# రాష్ట్ర అధికారిక చిహ్నం మారనుంది

**మొదటిపేజీ తరువాయి**

అలాగే రాష్ట్రగీతంగా అందెశ్రీ రాసిన జయజయహేకు పచ్చజెండా ఊపారు. అలాగే రాష్ట్ర చిహ్నం కూడా తెలంగాణ కు అద్దంపట్టేలా ఉండాలని ఆకాక్షించారు. ఈ క్రమంలో దానిని మార్చాలని నిర్ణయించారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు.టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్‌లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్‌లైన్ జీవోల్లో టీజీగా మార్చారు. ఈ క్రమంలో త్వరలోనే అంటే జూన్ రెండు నాటికి రాష్ట్ర చిహ్నం అధికారికంగా ఖరారు అయ్యే అవకాశం ఉంది.

# ఎన్నికల కౌటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగా ల్, బీహార్ రాష్ట్రాల సీఈవోలు తమ రాష్ట్రా ల్లో తీసుకున్న చర్యలను వివరించారు. కౌం టింగ్‌కు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఈ వో వికాస్‌రాజ్ ఈ సందర్భంగా తెలిపారు. కౌంటింగ్ అధికారులకు మొదటి రౌండ్ శిక్షణ మంగళవారం పూర్తవుతుందని వెల్లడిరచారు. ఈసీఐ ద్వారా 47 మంది పరిశీలకులను రాష్ట్రానికి పంపిస్తున్నట్టు డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ వ్యాస్ తెలియజేశారు.సమావేశంలో అదనపు సీఈవో డీఎస్ లోకేశ్‌కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవోలు పాల్గొన్నారు.

# ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

హైదరాబాద్:

తెలంగాణ దశాబ్ది అవతరణోత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేయబోతున్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడిరచారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ రవిగుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులతోపాటు నగరంలోని పేరొందిన హోటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కొత్తగూడెంలో రూ 1.23 కోట్ల గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం):**

కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు రూ 1.23 కోట్ల విలువైన 492 కేజీల గంజాయిని పట్టుకున్నారు. పోలీసుల కన్నుగప్పి సినిమా పక్కీలో ఎవరికి అనుమానం రాకుండా డీసీఎం వ్యాన్ క్యాబిన్ వెనుక సమాంతరంగా ఒక అర తయారుచేసి అందులో గంజాయి దాచిపెట్టి రవాణా చేస్తుండగా త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. త్రీటౌన్ సీఐ శివప్రసాద్ మీడియాకి తెలిపిన వివరాల ప్రకారం. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం తన సిబ్బందితో వెళ్ళి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ఓల్డ్ డిపోరోడ్డు వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఎంహెచ్ 20 ఈఎల్ 5732 నంబర్ గల అశోక్ లేలాండ్ డీసీఎం వ్యాన్ ఆపి తనిఖీ చేయగా క్యాబిన్ వెనుక అరలో దాచిపెట్టిన గంజాయి పాకెట్లు బయటకు తీసి తూకం వేయగా అది 492 కేజీలు ఉందని, దాని విలువ ఒక కోటి ఇరవై మూడు లక్షలని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన శుభమ్ శరత్ బండారీ (27), అంజత్ అబ్దుల్ షేక్ (36) అను ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు సమీప పెద్దగొంది గ్రామానికి చెందిన రాజు అను వ్యక్తి వద్ద ఈ గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర షోలాపూర్‌కు చెందిన యోగేష్ అనే వ్యక్తి వద్దకు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న త్రీ టౌన్, టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు.

# తెలంగాణపై తుఫాన్ ప్రభావం!

**మొదటిపేజీ తరువాయి**

ఇదిలా ఉంటే.. ఆదివారం తెలంగాణలో రెమాల్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురుగాలులకు రాష్ట్రంలో 14 మంది మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మృతి చెందగా.. శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్ లో గొడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

# 2వేల మంది సజీవసమాధి

**మొదటిపేజీ తరువాయి**



సుమారు 200 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కొండచరియలు విరిగిపడగా.. ఇళ్లు, పంటలు ధ్వంసమయ్యాయి. 8 మీటర్ల ఎత్తున శిథిలాలు కుప్పకూలాయి. కొండచరియలు విరిగిపడిన సమయంలో ప్రజలు నిద్రలో ఉండటంతో.. పెను ప్రమాదం నుంచి తప్పించుకోలేకపోయారు. భవనాలు కుప్పకూలాయి. ఈ విధ్వంసం ఆ దేశ ఆర్థిక జీవనరేఖపై పెను ప్రభావాన్ని చూపింది. అక్కడ పోర్గెరా మైన్ కి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా బ్లాక్ అయినట్లు అధికారులు వెల్లడిరచారు. అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టడం కూడా ప్రమాదకరంగా ఉందని చెప్పారు. ఘోర విపత్తును ఎదుర్కొన్న తమకు అందరూ సహాయ, సహకారాలు అందించాలని సైన్యం, ప్రజలను కోరింది ప్రభుత్వం. పాపువా న్యూ గినియాలో పరిస్థితి గురించి అంతర్జాతీయంగా అందరికీ తెలిసేలా చెప్పాలని, ఇది ఆదుకోవాల్సిన సమయమని పేర్కొంది.

# పోలింగ్ ప్రశాంతం



**మొదటిపేజీ తరువాయి**

జిల్లాలో 27.69 శాతం పోలింగ్ నమోదు కాగా.. ములుగు జిల్లాలో 31.99 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భార్యతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం భువనగిరి జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ తో కలిసి సందర్శించారు. అటు హనుమకొండలోని పింగిలి జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓటేశారు. ఇటు నకిరేకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సతీ సమేతంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండ జిల్లా హాలియాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. మరోవైపు.. సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి సైతం ఓటేశారు. హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతోంది. మొత్తం 600 పోలింగ్ బూత్ ల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా.. అత్యధికంగా పురుష ఓటర్లే ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో లక్షా 23వేల 985 మంది, నల్గొండ ఉమ్మడి జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఖమ్మం నగరంలో 57 పోలింగ్ కేంద్రాలున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కోసం 129 బ్యాలెట్ బాక్సులను అధికారులు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పక్రియ నిర్వహిస్తున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు తరలింపునకు అధికారులు ఏర్పాట్లు చేసారు. 12 జిల్లాల్లో ఈ పోలింగ్ కొనసాగుతోంది. బ్యాలెట్ ద్వారా పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం ఓటర్లు 4,63,839, 605 కాగా.. పోలింగ్ కేంద్రాలు, 807 బ్యాలెట్ బాక్సులున్నాయి. పురుష ఓటర్లు...2 లక్షల 88 వేల 189 మంది, మహిళలు లక్ష 75 వేల 645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు. 'ఖమ్మం ? నల్లగొండ ? వరంగల్' పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు. ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు.

# బెయిల్ వారం రోజులు పొడిగించండి

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో టెస్టులు చేయించుకోవడానికి మరో 7 రోజులు గడువు కావాలని సుప్రీంకోర్టును కోరారు. అరవింద్ కేజ్రీవాల్ ఢల్లీ లిక్కర్ స్కాం కేసులో మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు జూన్ 1 వరకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఢల్లీ లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ(ఇఆ) అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. దాదాపు 51 రోజుల తర్వాత అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు వచ్చారు. సుప్రీంకోర్టు అయనకు 21 రోజులు మాత్రమే రిలీఫ్ ఇచ్చింది. సుప్రీంకోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఢల్లీ ప్రభుత్వం 2021–22కి సంబంధించిన లిక్కర్ పాలసీని రూపొందించి అమలు చేయడంలో అవినీతి, మనీలాండరింగ్ జరిగిందని ఈ కేసులో ఆరోపణలున్నాయి.

# జ్వరంతో విచారణకు రావట్లే

**మొదటిపేజీ తరువాయి**

వారంతా బెంగళూరు సీసీబీ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నోటీసులు అందుకున్న వారిలో నటి హేమ కూడా ఉంది. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. వీరిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అయితే హేమ మాత్రం తాను రేవ్ పార్టీలో లేనంటూ బుకాయించింది. హైదరాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో ఉన్నానంటూ వీడియో రిలీజ్ చేసింది. కట్ చేస్తే బెంగుళూరు పోలీసులు హేమ ఫోటోను రిలీజ్ చేశారు. అంతే సీన్ మాత్రం రివర్స్. హేమ ఈ పార్టీకి తన పేరుతో కాకుండా కృష్ణవేణి అనే పేరుతో హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది.

## రెండు వేర్వేరు ప్రమాదాల్లో 8మంది దుర్మరణం

**తిరుపతి, కృష్ణా జిల్లాల్లో కారు ప్రమాదాలు**

తిరుపతి : ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి, కృష్ణా జిల్లాలో జరిగిన దుర్ఘటనల్లో కారులో వెళ్తున్న వారు కన్నుమూశారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎం కొంగరవారిపాలెంలో కల్వర్టును కారు ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో నలుగురు ఘటనా స్థలంలోనే చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం సమయంలో మూడు మృతదేహాలు కారులో ఇరుక్కున్నాయి. వాటిని తీసేందుకు అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమిచారు. దారి కనిపించకపోవడం అతివేగమే ఈప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతులంతా నెల్లూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు.

# విచారణకు సహకరిస్తా..

**మే 31న పోలీసుల ఎదుట హాజరవుతా**

**కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ**

**న్యూఢిల్లీ:** తన సెక్స్ టేపులు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు తనపై లైంగిక వేధింపుల కేసుల నేపథ్యంలో కర్ణాటక జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.. దాదాపు అతను దేశం విడిచి వెళ్లి నెల దాటిపోయింది. అయితే.. తాజాగా కీలక కథనం బయటికొచ్చింది. మే 31న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు హాజరుకానున్నట్లు ప్రజ్వల్ రేవణ్ణ తెలిపారు. 'నన్ను తప్పుపట్టవద్దు, 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతాను, సహకరిస్తాను. న్యాయవ్యవస్థను నమ్ముతాను, ఇవి నాపై తప్పుడు కేసులు. చట్టాన్ని నమ్ముతున్నాను' అని ఓ మీడియాతో చెప్పినట్లు సమాచారం.జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడు అయిన 33 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణ.. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన పలు సందర్భాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పలువురి మహిళలను లైంగికంగా వేధించిన పలు వీడియోలు బయటకు రావడంతో ఏప్రిల్ 26న అతను దేశం విడిచి వెళ్లిపోయాడు. కాగా.. ఈ ఆరోపణలను రేవణ్ణ 'రాజకీయ కుట్ర' అని పేర్కొన్నాడు. తాను డిప్రెషన్?లో ఉన్నానని.. తన ఆచూకీ చెప్పనందుకు పార్టీ కార్యకర్తలకు ప్రజ్వల్ రేవణ్ణ క్షమాపణలు చెప్పారు. ప్రజ్వల్ విదేశాలకు పరారై నెల రోజులైంది. ఇప్పటి వరకు అతని ఆచూకీని స్పెషల్ ఇన్విస్టిగేషన్ ఫోర్స్ గుర్తించలేకపోయింది. నాలుగు సార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది.

# ప్రభుత్వ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు

**మొదటిపేజీ తరువాయి**

అగ్నిప్రమాదం కేసుపై గుజరాత్ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈసందర్భంగా రాజ్‌కోట్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడిరది. 'మీ పరిధిలో ఇంతటి భవనం ఉందని మీకు తెలియదా? కళ్లు మూసుకున్నారా? ఫైర్ సేఫ్టీ లేకుండా రెండున్నరేళ్లుగా ఇది ఉందని ఎలా చెబుతారు. టికెట్ వసూలు చేసేటప్పుడు వినోద పన్ను గురించి తెలియదా?' అని జస్టిస్ బైరెన్ వైష్ణవ్, జస్టిస్ దేవాన్‌దేశాయ్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఆ భవనం ప్రారంభ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కూడా పాల్గొన్నట్లు మీడియా కథనాలను చూపిస్తూ.. ఆ అధికారులు ఎవరు? వాళ్లంతా ఆడుకోవడానికి అక్కడికి వెళ్లారా? అని ప్రశ్నించారు.ఆ గేమ్ జోన్ ఏర్పాటైనప్పటి (2021) నుంచి ఈ ప్రమాదం జరిగినంతవరకు రాజ్‌కోట్ కమిషనర్లుగా పనిచేసినవారంతా ఈ విషాదానికి బాధ్యత వహించాల్సిందేనని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. వారంతా వేర్వేరుగా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనుమతుల కోసం టీఆర్‌పీ గేమ్ జోన్ తమను సంప్రదించలేదంటూ ఆర్‌ఎంసీ తరఫు న్యాయవాది వివరించే సమయంలో హైకోర్టు ధర్మాసనం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో.. దీనికి ఓ వ్యక్తిని బాధ్యుడిని చేసేందుకు ప్రభుత్వం ముందుకురావాలని, అప్పుడే కఠిన చర్యలు తీసుకోవచ్చని తెలిపింది. పిటిషనర్ చేసిన విన్నపంపై ధర్మాసనం స్పందిస్తూ..' కఠిన చర్యలు ఎవరు తీసుకుంటారని ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై మాకు నమ్మకం లేదు. మేం ఆదేశాలిచ్చిన నాలుగేళ్ల తర్వాత కూడా.. ఇలా జరగడం ఇది ఆరోసారి. ప్రాణాలు కోల్పోవడాన్నే వాళ్లు కోరుకుంటారు. ఆ తర్వాత యంత్రాంగాన్ని పురమాయిస్తారు. ఫైర్ సేఫ్టీకి సంబంధించి ఓ పిల్‌పై గతంలో ఇచ్చిన ఆదేశాలపై ఏం చేశారు. నెలలుగా కార్పొరేషన్ ఏం చేస్తోంది' అని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# డిఎస్సీ, ఉద్యోగాల కల్పనలో విఫలంపై నిరాశ

**మొదటిపేజీ తరువాయి**

నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. మటట్ఇ, ఇసుక, మద్యం, గంజాయి వ్యాపారాలు బాగుపడ్డాయి. అడ్డగోలుగా రాష్ట్రంపై మాఫియా దండెత్తింది. నిలదీసిన వారిని నిలువునా చీల్చారు. ఉద్యోగాల కల్పన జరగలేదు. రాజధాని లేకుండా పోయింది. పోలవరం పడకేసింది. ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని జరగలేదు. అయితే దీనిని ప్రజలు ఎలా స్వీకరించారన్నది తేలనుంది. ఇదే అభివృద్ధి అనుకుంటే ప్రజలు జగన్‌కు బ్రహ్మరథం పట్టివుంటారు. కాదనుకుంటే ఓటర్లు మరో రకంగా స్పందించది ఉంటారు. ఇదంతా మరో ఐదు రోజుల్లో తేలనుంది. ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల ప్రకటన చేసినా అది కార్యరూపం దాల్చలేదు. ఐదేళ్లుగా కాలయాపన చేసి ఇప్పుడు ప్రకటించడం, అది కోర్టుల్లో నలిగి వాయిదా పడడం వంటివి జగన్ అసమర్థతకు నిర్శనంగా చూడాలి. జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు–ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక పక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, నోటిఫికేషన్ వెలువరించింది. భారీగా ఆశల కల్పించి వారిమీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం. ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టడమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపించింది. దీనిపై నిరుద్యోగులు ఎలా స్పందిచారన్నది కూడా తేల్చబోతున్నారు. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు ప్రచారం వేసుకోవడం అర్థరహితం. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ, ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం, అది కోర్టుల కారణంగా ఆగిపోవడం నిరుద్యోగులను మోసగించటమే! ఇవన్నీమొన్నటి ఎన్నికల్లో అంశాలుగా మారాయి. వీటిపై ప్రజలు ఎలా స్పందించారన్నది కూడా తేలనుంది.

# నిఫ్టీ, సెన్సెక్స్ సరికొత్త రికార్డు




**న్యూఢిల్లీ:**

సోమవారం స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9.27 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 75,552 వద్ద ట్రేడ్ అవ్వగా.. నిఫ్టీ 46 పాయింట్లు లాభంతో 23,003వద్ద ఉంది. ఇక డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.09 వద్ద ప్రారంభమైంది. సోమవారం ఇంట్రాడే ట్రేడిరగ్ సెషన్ లో స్టాక్ మార్కెట్ సరికొత్త బెంచ్ మార్క్ ను అందుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త రికార్డుల్ని నమోదు చేశాయి. %ూడా దీజు% సెన్సెక్స్ మొదటిసారిగా 76000 మార్క్ ను దాటింది. నిఫ్టీ 50 కూడా 500 పాయింట్లకు పైగా పెరిగి.. గరిష్ఠ స్థాయి 23,110.80కి చేరింది. మధ్యాహ్నం 1.26 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 495.85 పాయింట్లు పెరిగి 75,906.24 వద్ద, నిఫ్టీ 126.45 పాయింట్లు పెరిగి 23,083.55 వద్ద ఉన్నాయి. ముంబై దలాల్ స్ట్రీట్ లోనూ మార్కెట్ సూచీలు లాభాలను చూశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ స్టాక్ లు భారీ లాభాలను అందించాయి. నిఫ్టీ 50లో దివీస్ లాబొరేటరీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్ లు లాభాలు పొందిన వాటిలో టాప్ 5లో ఉన్నాయి. అలాగే విప్రో, గ్రాసిమ్, ఓఎన్ జీసీ, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐషర్ మోటార్స్ టాప్ లూజర్ల జాబితాలో ఉన్నాయి. ఒక్కసారిగా కొత్తరికార్డులతో మదుపరులకు లాభాలతో ఆశలు చూపించిన స్టాక్ మార్కెట్లు చివరికి ఫ్లాట్ గా ముగిశాయి. 600 మేర లాభపడిన సెన్సెక్స్.. అమ్మకాల ఒత్తిడి పెరగడంతో.. వచ్చిన లాభాలన్నింటినీ కోల్పోయింది. దీంతో సెన్సెక్స్ ఫ్లాట్ గా ముగిసింది. నిఫ్టీ మాత్రం 22,900కి పైనే ముగిసింది. కేంద్రంలో బీజేపీనే మళ్లీ అధికారంలోకి వస్తుందన్న వార్తలు స్టాక్ మార్కెట్లను లాభాల బాటపట్టించాయి. జూన్ 4 ఫలితాల తర్వాత బీజేపీ దేశంలో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించనుందంటూ యూబీఎస్ అంచనా వేసింది. ఒకవేళ బీజేపీ 250 కంటే తక్కువ సీట్లు సాధిస్తే.. ఇన్వెస్టర్లు 10–20 శాతం నష్టపోయే అవకాశాలున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

నినాదం

# సంపాదకీయం

## హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి తీసుకుంటే శూన్యమనే చెప్పాలి. రెండుగా విడిపోయిన రాష్ట్రాలపై ఆర్థిక భారం భారీగా పడిరది. ఇరు రాష్ట్రాల్లో కొత్తంగా ఇద్దరేసి సీఎంలు ఏర్పడడం మినహా ఒరిగేందేమీ లేదు. దీనికితోడు రెండు రాష్ట్రాల్లో అవినీతి విపరీతంగా పెరిగి ప్రజలకు భారంగా మారింది. తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజల డబ్బును నీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేశారు. ఇకపోతే జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తి కావస్తున్నా ..కేంద్రం ఒక్కటంటే ఒక్క హామీని గట్టిగా నెరవేర్చలేదు. సరికదా లక్షల కోట్లు ఇచ్చామని లెక్కలు చెబుతోంది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రలను తమ రాజకీయ, ఆర్థిక వనరుగా ఇరు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు ఉపయోగించుకున్నారు. వారు మత్రమే ఆర్థికంగా బాగు పడ్డారు. ప్రజలు చితికి పోయారు. రాష్ట్రాలు ఆర్థికంగా చితికి పోయాయి. ఇదీ విభజన గురించి క్లుప్తంగా చెప్పుకుంటే వచ్చే..సమాధానం. ఇకపోతే రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇచ్చిన విభజన హామీలకు జూన్ 2తో గడువు తీరనుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం కానుంది. అక్కడ ఎపికి చెందిన భవనాలనూ తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలోనే సాధారణ పరిపాలనశాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి గడువు తీరనున్న తేదీ దగ్గరపడుతున్నా 9, 10 షెడ్యూలులోని ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎపి భవన్, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా తేల్చలేదు. కొన్ని భవనాలను కొలతలు తీసి, సరిహద్దులు నిర్ణయించినా పూర్తి కేటాయింపులు జరగలేదు. రాజధాని అంశాన్ని తేల్చకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు హైదరాబాద్, విజయవాడ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల కొన్ని కార్యాలయా లను కర్నూలులో ఏర్పాటు చేసినా ఆర్థికపరమైన అంశాలపై క్లారిటీ రాలేదు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండో తేదీతోనే విభజన చట్టాన్ని ముగించేస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందాకా ఆగుతారా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యుత్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల అంశం సుప్రీంకోర్టులో పెండిరగ్ ఉంది. కేసు పెండిరగ్‌లో ఉండగా విభజన హామీల అంశాన్ని పూర్తి చేస్తారా? లేక కోర్టు కేసు తేలే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు ఎపికి చెందిన ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ నుండి అక్కడకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. మూడేళ్ల క్రితం దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఒకట్రెండు రోజుల్లో ఉద్యోగుల మార్పిడి ఒప్పందం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో అక్కడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీంతో ఆ అంశం పెండిరగులో ఉంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్ల అంశం ఇంకా తేల్చలేదు. దీనిపై సిఎం జగన్ గానీ, గత సిఎం చంద్రబాబు గానీ పూర్తిగా తేల్చకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరించారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితోపాటు, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా పదేళ్లలో పరిష్కరించుకోవాల్సి ఉన్నా ఇరు రాష్ట్రాల సిఎంలు పక్కన పెట్టేశారు. లేనిపక్షంలో పరస్పర అంశాల వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోతుంది. ఇప్పుడు ఇదో పెద్ద సమస్యగా మారింది. పెండిరగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది రంగాలకు సంబంధించిన అంశాలు ఇక నుండి కేంద్ర పర్యవేక్షణలోకి వెళ్లనున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్రాక్రి చెందిన ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల అడ్రస్ హైదరాబాద్‌గానే ఉంది. సాయంత్రం అక్కడకు వెళ్లడం, ఉదయం ఇక్కడకు రావడం పనిగా పెట్టుకున్నారు. వ్యాపార లావాదేవీలు, కంపెనీల అడ్రస్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. కుటుంబాలు, పిల్లల చదువులు అన్నీ దాంతోనే ముడిపడి ఉన్నాయి. అమరావతి నిర్మాణం జరిగివుంటే రాజధాని సమస్య తీరేది. ప్రజలకు కడా స్పష్టత వచ్చివుండేది. రాజధాని కూడా అభివృద్ధి జరిగితే ఉపధా, ఉద్యోగావకాశాలు వచ్చివుండేవి. కానీ అలా జరగలేదు. గత పదేళ్లుగా అమరావతిపై నాన్చవేత ధోరణితో కాలక్షేపం చేశారు. అమరావతి కాకుండా జగన్ తన హయాంలో మూడు రాజధానులు అంటూ కొత్త చర్చ తెచ్చారు. దీంతో అసలు రాజధాని అన్నది లేకుండా పోయింది. జూన్ రెండు లేదా కొత్త ప్రభుత్వం వచ్చి పార్లమెంటు చేసిన ఒప్పందం ప్రకారం నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పగించేస్తే ఇప్పుడు ఎపిలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల అడ్రస్‌లన్నీ వేరే రాష్ట్రంలోనే ఉండనున్నాయి. జూన్ రెండు తరువాత ఇదే కీలక అంశంగా ముందుకు రానుంది. ఇవన్నీ తీరని సమస్యలు అయితే..కేంద్రం ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదు. ఇరు రాష్ట్రాల సిఎంలను గుప్పిట్లో పెట్టుకుని మోడీ తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిం చారు. విబజన హామీలను తుంగలో తొక్కారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం, వెనకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, ప్రత్యేకహోదా అన్ని మంటకలిశాయి. వాటిపై ఎక్కడా ప్రస్తావన లేదు. మొన్నటి ఎన్నికల్లో కూడా ఈ అంవాలను ప్రస్తావించలేకపోయారు. ఇలా కేంద్రం తీరుతో ఇరు తెలుగు రాష్ట్రాలు కూడా భారీ నష్టపోయాయి. ఇటు సిఎంలు, అటు ప్రధాని తీరు వల్ల రాజకీయ లక్ష్యం నెరవేరింది తప్ప..ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదు. ప్రాంతీయ పార్టీలను పెట్టుకున్న కెసిఆర్, జగన్ కుటుంబాలు బాగు పడ్డాయి.. వారిని నమ్ముకున్న నేతలు, అనుయాయులు బాగు పడ్డారు. కానీ రెండు రాష్ట్రాల ప్రజలు మాత్రం ఘోరంగా మోసపోయారు. విభజనతో ఏమి సాధించామో చెప్పుకోలేని వైఫల్యాలను మూటకట్టు కున్నాం.

# జమిలి ఎన్నికలతో వరుస ఎన్నికలకు స్వస్తి



### వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే
### ఎండాకాలం ఎన్నికలకు ఇక ముగింపు పలుకుతాం
### కేంద్రహోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ

న్యూఢిల్లీ:

విభజన సందర్భంగా ఎపికి ఒనగూర్చే ప్రయోజనాల విషయంలో కేంద్రం ఓ రకంగా చేతులు ఎత్తేసిందనే చెప్పాలి. కానీ చాలానే చేశామని బిజెపి ప్రకటించుకుంది. పైగా విశాఖ ఉక్కును తెగనమ్మే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి వైఫల్యాలు అనేకం. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా ఒక్కటంటే ఒక్క మేలు చేయలేదు. అయినా ఎపిలో గణనీయంగా సీట్లు గెల్చుకో బోతన్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా వచ్చేది ఎన్డీయే సర్కారేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగు దేశం, జనసేన పార్టీలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని సంపూర్ణ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో తాము దాదాపు 17 లోక్‌సభ స్థానాలను గెల్చుకుంటామనీ విశ్వాసం వ్యక్తం చేశారు. సార్వత్రిక సమరంలో దేశవ్యాప్తంగా 400కుపైగా సీట్లు సాధిస్తామన్నారు. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సమయం వచ్చేసిందని షా అన్నారు. వాటితో ఎన్నికల వ్యయం దిగివస్తుందని పేర్కొన్నారు. మండే ఎండల్లో కాకుండా, మరేదైనా సమయంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడంపై కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్‌లలోనూ ఈ దఫా కమల దళం ప్రభుత్వాలను ఏర్పాటుచేస్తుందని జోస్యం చెప్పారు. ఓ ప్రముఖ వార్తాసంస్థతో ఆయన పలు అంశాలపై మాట్లాడుతూ ఎపిలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుతందని అన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చాక.. ఐదేళ్ల కాలంలో విస్తృత సంప్రదింపుల అనంతరం దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని తాము అమలు చేయనున్నట్లు షా చెప్పారు. భాజపా అధికారంలో ఉన్న రాష్టాల్లోన్రే కాకుండా, విపక్ష పార్టీల పాలనలోని రాష్టాల్లోన్రూ ఈ దఫా తమకు మెరుగైన ఫలితాలు వస్తాయని షా ధీమాగా పేర్కొన్నారు. 147 సీట్లున్న ఒడిశా అసెంబ్లీలో కమల దళం 75 స్థానాలు గెల్చుకుంటుందని అంచనా వేశారు. ఆ రాష్ట్రంలో 16-17 ఎంపీ సీట్లను తమ ఖాతాలో వేసుకుంటామని జోస్యం చెప్పారు. ఆంధప్రదేశ్‌లో 17, పశ్చిమ బెంగాల్‌లో 24-32 లోక్‌సభ స్థానాలు ఎన్డీయేకు దక్కుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. యూసీసీని అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యతను రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటు, రాష్టా శాసనసభల భుజస్కంధాలపై ఉంచారని షా పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్ నిర్దేశిరచిన మూలసూత్రాల్లో యూసీసీ కూడా ఉందని చెప్పారు. తమ సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక.. అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి వచ్చే ఐదేళ్లలో దాన్ని అమల్లోకి తీసుకొస్తుందని స్పష్టం చేశారు. సాయుధ బలగాల్లో నియామకం కోసం మోదీ సర్కారు తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. అగ్నిపథ్ కంటే ఆకర్షణీయ పథకం యువతకు ఇంకొకటి ఉండదన్నారు. నాలుగేళ్ల సర్వీసు అనంతరం పదవీవిరమణ పొందే అగ్నివీర్‌లకు రిజర్వేషన్ కారణంగా కేంద్ర సాయుధ పోలీసు దళాల్లో ఉద్యోగావకాశాలు 7.5 రెట్లు అధికంగా ఉంటాయని తెలిపారు. అగ్నిపథ్‌ను సరిగా అర్థం చేసుకోకుండా.. దాన్ని రద్దు చేస్తామని హామీ ఇస్తున్న రాహుల్‌గాంధీని చూస్తుంటే జాలేస్తోందన్నారు. ఏకీకృత వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని తీసుకొస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇస్తోందని షా తెలిపారు. ధనవంతులు ఉపయోగించే విలాస వస్తువులపై, పేదలు వాడే సరకులపై ఒకే పన్ను రేటును అమల్లోకి తీసుకురావడం ఎలా సముచితమని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో తామేమీ మతం ఆధారిత ప్రచారం చేయడం లేదని షా స్పష్టం చేశారు. ఒకవేళ ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడటం, ఆర్టికల్-370 రద్దును చూపుతూ ఓట్లు అడగడం, యూసీసీని అమలు చేస్తామని చెప్పడం మతం ఆధారిత ప్రచార కార్యకలాపాలే అయితే.. భాజపా అలాంటి ప్రచారం చేసిందని, ఇకముందూ కొనసాగిస్తుందని స్పష్టంచేశారు. ఈవీఎంలు, పోల్ డేటాకు సంబంధించి ఈసీపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. భాజపా ఓడిపోయిన తెలంగాణ, కర్నాటక హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్టాల్లోనూ ఇప్పుడు అనుసరించిన విధానాలనే ఈసీ అనుసరించిన సంగతిని గుర్తుచేశారు. ఓటమిని ముందుగానే గ్రహించి.. రాహుల్ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకే పోలింగ్ విధానంపై కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తుతోందంటూ ఎద్దేవా చేశారు. దేశంలో నక్సలిజం సమస్య అంతమవుతుందని షా ఉద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తప్ప మరెక్కడా మావోయిస్టులు లేరని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఈసారి వేర్పాటువాదులు కూడా అత్యధికంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని షా అన్నారు. అక్కడ పోలింగ్ ప్రశాంతంగా ముగియడం మోదీ ప్రభుత్వం సాధించిన విధానపరమైన విజయమని పేర్కొన్నారు.

# బంగ్లా లో తీరం దాటిని రీమాల్ తుఫాన్

### ఈదురుగాలులతో బంగ్లాదేశ్ అతలాకుతలం
### తెలుగు రాష్టాల్లోనూ విపరీతంగా ఈదురుగాల వర్షం
### మొత్తం 15మంది చనిపోయి ఉంటారని అంచనా

కోల్‌కతా/విశాఖపట్టణం:
తీవ్ర తుఫానుగా బలపడిన 'రెమాల్' పశ్చిమబెంగాల్‌లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్‌లోని మంగ్లా పోర్టు సమీపంలోని ఖేపుపర మధ్య ఆదివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటలకు 120-135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు రెమాల్ ఆదివారం రాత్రి బంగ్లాదేశాన్ని తీరాన్ని తాకిందని, బెంగాల్ తీరాన్ని దాటే పక్రియను ప్రారంభించిందని అక్కడి అధికారులు వెల్లడిరచారు. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12.00-1.00 మధ్య తీరాన్ని దాటిందని, ఆ తర్వాత రెమాల్ తుఫాన్ బలహీనపడుతుందని తెలిపారు. పశ్చిమబెంగాల్ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లక్ష మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టు అధికారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమాన సర్వీసులను రద్దు చేశారు. తుఫాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో 8 లక్షల మందికి పైగా ప్రజలను అక్కడి అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, ఈశాన్య రాష్టాల్లో మంగళవారం వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలుగు రాష్టాలపై రీమల్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఓ వైపు ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే అంతలోనే వాతావరణం మారిపోతుంది. తెలంగాణలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలుల ధాటికి ప్రజలు ప్రజలు చిగురుటాకులా వణికిపోయారు. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో 15 మంది వరకు చనిపోయారు. భారీగా భారీ ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు కొమ్ముగుట్టలో వర్షం ధాటికి నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మల్లేష్ (38), అతని కుమార్తె అనూష (11), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన కూలీలు చెన్నమ్మ (37) రాములు(40) అక్కడికక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లిలో చెట్టుకొమ్మలు విరిగిపడి యాదాద్రి జిల్లా బొమ్మలరామారంనకు చెందిన నాగిరెడ్డి రామిరెడ్డి, ధనంజయ్య దుర్మరణం చెందారు. ములుగు మండలం క్షీరాసాగర్‌లో గోడ కూలి ఇద్దరు మరణించారు. ఈదురుగాలుల ధాటికి కోళ్లఫారం గోడ కూలడంతో గణపురం గ్రామానికి చెందిన గంగ గౌరీశంకర్ (30), చంద్రాయణగుట్టకు చెందిన భాగ్య(40) చుట్టాల వద్దకు వచ్చి మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్‌కర్నూల్ సమీపంలోని మంతటి చౌరస్తా దగ్గర షెడ్డుపై నుంచి సిమెంటు ఇటుకలు పడి వికారాబాద్ జిల్లా బషీర్‌బాద్ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన వేణు (34) మృతి చెందాడు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు రైతులు మృత్యువాత పడ్డారు. బిజినేపల్లి మండలం నంది ఒడ్డెమాన్‌లో రైతు అంజన్‌రెడ్డి (49), తిమ్మాజీపేట మండలం మారేపల్లిలో రైతు కుమ్మరి వెంకటయ్య (55) పొలంలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు గురయ్యారు. తెలకపల్లికి చెందిన దండు లక్ష్మణ్ (12) పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు.
హైదరాబాద్ శివారు హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. వనస్థలిపురం గణేష్ ఆలయం రోడ్డులో భారీ చెట్టు కూలిపోవడంతో ట్రాఫిక్ జాం అయ్యింది. పలు కార్లు దెబ్బతిన్నాయి. హయత్‌నగర్-1 డిపోలో చెట్టు విరిగి పడడంతో బస్సు ధ్వంసమైంది. అర్ధరాత్రి వరకు విద్యుత్ లేక చాలా కాలనీల్లో జనం అల్లాడిపోయారు. రాయదుర్గం, గచ్చిబౌలి, టీఎన్‌జీవో కాలనీ, గౌరవెలి ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడ్డాయి. వర్షం ధాటికి ఐకియా, బయోడైవర్సిటీ, కొండాపూర్ సర్కిల్, గచ్చిబౌలి ఔటర్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడిరది. రీమల్ తుఫాన్ దాటికి తెలంగాణలో వర్షాలు కురవగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. పలుచోట్ల వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ హెచ్చరించారు. తీవ్ర తుఫాన్ ప్రభావంతో ఏపీలోని ప్రధాన ఓడరేవుల్లో ఆదివారం రెండవ నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఉప్పాడ బీచ్ రోడ్డు నుంచి కాకినాడ వెళ్లే వివిధ వాహనాల రాకపోకలను కొత్తపల్లి మండల పోలీసులు ఆపేశారు. గోర్స, పండూరు, పిఠాపురం మీదుగా కాకినాడ చేరుకోవాలని సూచించారు.

### ఛత్తీస్‌ఘడ్‌లో
# నక్సల్స్ హింస

### రెండు సెల్ టవర్లు దగ్ధం

రాయ్‌పూర్: ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లతో రెచ్చిపోయిన నక్సలైట్లు ఆదివారం అర్ధరాత్రి మరో దారుణమైన ఉదంతానికి పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో నిర్మాణంలో ఉన్న రెండు బీఎస్ఎన్ఎల్ టవర్‌లకు నిప్పు పెట్టారు. ఆ తర్వాత నక్సలైట్లు పలు బ్యానర్లు, పోస్టర్లను కూడా అక్కడ వేశారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలోని చమేలీ గ్రామం పరిధిలో చోటుచేసుకుంది. ఛోటాదొంగర్ పోలీస్ స్టేషన్‌కు 4 కిలోమీటర్ల దూరంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం విశేషం. దీంతో ఆ ప్రాంతంలో జిల్లా పోలీసు బలగాలు, ఐటీబీ అధికారులు సోదాలు చేస్తున్నాయి. టవర్‌ను త్వరలో ప్రారంభించబోతున్నారని తెలిసి నక్సలైట్లు దానికి నిప్పుపెట్టారని భద్రతా బలగాలు తెలిపాయి. అంతేకాదు ఛోటెడోంగర్‌కు చెందిన పద్మశ్రీ వైద్యరాజ్ హేమచంద్ర మాంరీaని బ్రోకర్‌గా అభివర్ణించి దేశం నుంచి వెళ్లిపోవాలని నక్సలైట్లు( బెదిరించారు. ఇప్పటికే పద్మశ్రీ హేమచంద్ర మాంరీa మేనల్లుడు కోమల్ మాంరీaని నక్సలైట్లు దారుణంగా హత్య చేశారు. వైద్యరాజ్ హేమచంద్ర మాంరీaని బ్రోకర్ అని ఆరోపిస్తూ బెదిరిస్తున్నారు. దీంతో జిల్లా కేంద్రంలోని సేఫ్ హౌస్‌లో వైద్యరాజ్‌కు పోలీసు యంత్రాంగం భద్రత కల్పించింది. ప్రాంతంలో బీజేపీకి చెందిన ముగ్గురు కీలక నేతలను నక్సలైట్లు ఇప్పటికే హతమార్చారు. వారిలో సాగర్ సాహు, రతన్ దూబే, పంచమ్ దాస్ ఉన్నారు. బీజేపీ నేతల హత్య అనంతరం ఆయా ప్రాంతాల్లో ఉంటున్న కీలక నేతలను జిల్లా కేంద్రానికి తరలించి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతోపాటు నక్సలైట్ల హిట్ లిస్ట్‌లో ఉన్న నేతలు, గ్రామస్తులకు కూడా సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేశారు. వారిలో పలువురు కాంగ్రెస్ నేతలు కూడా ఉన్నారు.

(ఆధ్యాత్మిక చింతన )

# అందరిలో మనం ఉండాలి!

సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని

తెలిసిన వాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది. అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసి మెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది` అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ధమైన్ర సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి` ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే` మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష !శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది.





# వేములవాడకు పోటెత్తిన భక్తులు


వేములవాడ :
దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం వేములవాడకు భక్తులు పోటెత్తారు. శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం వేకువ జాము నుంచే భారీగా తరలివచ్చారు. తెలంగాణలోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది భక్తులు చేరుకున్నారు. రాజన్న దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. కోడె మొక్కుల కోసం క్యూలైన్‌లో భారీగా భక్తులు వేచి ఉన్నారు. ఆలయ ఈవో రామకృష్ణ, అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం కావడంతో రాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతోపాటు కోడె మొక్కును తీర్చుకున్నారు.

## నకిలీ పత్తివిత్తనాల పట్టివేత



**కోడంగల్ మే 27 మనం న్యూస్:**
అధికారుల తనిఖీల్లో నకిలీ విత్తనాలు పట్టుబడ్డాయి కోడంగల్ ఎస్సై సిహెచ్ భరత్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి పి లావణ్య లు తనిఖీ చేయగా మండలంలోని హస్నాబాద్ గ్రామంలోబోయిని ఆశప్ప తండ్రి హన్మప్ప ఇంట్లో ఇరవై ప్లాస్టిక్ సంచులలో 9.72 క్వింటాల్ల నఖిలీ పత్తి విత్తనాలు నిల్వ ఉన్నట్లు వారు తెలిపారు.అధికారులు బోయిని ఆశప్ప ను విచారించగా, కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి మండలం సర్జాఖాన్ పేట్ గ్రామానికి చెందిన హన్మప్ప తండ్రి బసప్ప వయస్సు 38సం"లు, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా,ఇంకొల్లు మండలం ఇదుపులపాయ గ్రామానికి చెందిన వేణు బాయి తండ్రి చలపతిరావు వయస్సు 52సం"లు ఇద్దరు కలిసి కోడంగల్ మండలం లోని హస్నాబాద్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల రైతులకు ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు గాను బోయిని ఆశప్ప ఇంట్లో అద్దెకు ఉంచినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పి.లావణ్య పంచనామా నిర్వహించి ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై సిహెచ్ భరత్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంచే నిషేధించబడిన నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన, నిల్వచేసిన వారు ఎవరైనా సరే తమదృష్టికి తీసుకురావాలని, ఎస్సై మరియు, వ్యవసాయ అధికారి తెలిపారు.

## పత్తి విత్తనాలు కొనుగోలుపై అవగాహన



**కోడంగల్ మే 27 మనం న్యూస్:**
కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం కొత్తూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎం. అనురాధ మేడం వానాకాలం సీజన్ కి సంబంధించిన పత్తివిత్తనాలు కొనుగోలు చేయడం పై అవగాహన కల్పించారు.రైతులు ఎక్కడ కూడా లూజు విత్తనాలు కొనుగోలు చేయరాదని, ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అనంతరం తెలంగాణ రైతన్న పాటను రైతులకు వినిపించారు.ఈకార్యక్రమంలో ఏఈఓ రేణుక మరియు కొత్తూరు రైతులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**చేవెళ్ల,మే 26 (నినాదం న్యూస్):-**
చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీకాంత్ 10వ తరగతి చదివాడు. విషయం తెలుసుకున్న ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూ.35 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు.

## గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 27 నినాదం న్యూస్:**
చేవెళ్ల మాజీ ఎంపీ, బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తన గెలుపుకై విశేషమైన కృషి చేసిన బిజెపి పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతగా హైదరాబాద్ లోని దాస్పాల్ హోటల్ లో లంచ్ ఏర్పాటు చేసి వారితో ముచ్చటించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు తో పాటు, సీనియర్ నాయకులు పాండు గౌడ్, కోట్ పల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ కొండి రాములు, ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంధ్యయ్యా, శరణారెడ్డి, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, సీనియర్ నాయకులు పతంగి పాండు, శివకుమార్, క్రిష్ణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరి, సాయినాథ్ నేతల ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

### -సమావేశానికి హాజరైన జెకె శేఖర్ యాదవ్

**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):**



గాజులరామారంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజులరామారం డివిజన్ బిజెపి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్, కో కన్వీనర్ శివాజీ రాజా లు హాజరైనారు. కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన ముఖ్య నేతలకు కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేతలు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, చక్రి, బాలకృష్ణ, యాదగిరి రెడ్డి, మురళి, రేవతి రెడ్డి, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగమూర్తి

- డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి
- బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం, తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప ధీర వనిత
- జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి మహేష్
- ఘనంగా 89 వ వర్ధంతి వేడుకలు



**చేవెళ్ల మే 27(నినాదం న్యూస్):**
పేద బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ అని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్,జిల్లా కార్యదర్శి మహేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ వద్ద మాత రమాబాయ్ అంబేద్కర్ 89వ వర్ధంతిని పురస్కరించుకొని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాత రమాబాయి అంబేద్కర్ ఒక త్యాగం, ఒక పోరాటమని, ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుందనేదానికి రమాబాయి జీవితం ఉదాహరణ అన్నారు. ఉన్నత చదువుల కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళితే పిడకలు అమ్మి కుటుంబంతో పాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేదని, రమబాయికి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లలకు మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యపడలేదన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కోసం జీవితకాల కష్టపడిందన్నారు. అంబేద్కర్ గొప్ప చదువులు చదవడానికి రామబాయి కృషి గొప్పదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే మనం స్వేచ్ఛగా బ్రతుకుతునమన్నారు. రమాబాయి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీపీఐ నాయకులు సుధాకర్, సభ్యులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):**
భారత దేశ తోలి ప్రధాన మంత్రి, ఆధునిక భారత నిర్మాత భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, 21 వ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), 24 డివిజన్ ఇంచార్జి మల్లికార్జున్, 125 డివిజన్ అధ్యక్షులు ఎం డి. లాయక్,డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్, మేడా శ్రీనివాస్, గఫ్ఫార్, శ్రీశైలం యాదవ్, మధుసూదన్ రెడ్డి, కలీం, అజయ్, ఖయ్యుమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునగాలలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్



**మునగాల,మే27 (నినాదం న్యూస్):**
తెలంగాణలోని ఖమ్మం-నల్గొండ- వరంగల్ ఉమ్మడి జిల్లాలో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మునగాల మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో మునగాల మండల వ్యాప్తంగా రెండు బూతులను(484,485) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ రెండు బూతులలో కలిపి 2028 పట్టబద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు.484 వ బూతులో పురుషులు 704, స్త్రీలు 322 మొత్తం 1026 ఓట్లు ఉండగా 485 వ బూతులో పురుషులు 698, స్త్రీలు 304 మంది మొత్తం 1002 ఓట్లు ఉన్నాయి. 484వ బూతులో పురుషులు 325, స్త్రీలు 185 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా ఈ బూతులో 505 ఓట్లు ఫోల్ అవ్వగా(49.22%), 485 వ బూతులో పురుషులు 383, స్త్రీలు 174 ఓట్లు పోలవ్వగా (55.59%) మొత్తం రెండు బూతులలో కలిపి ఓట్లు 74.8% ఓట్లు పోలైనట్లు స్థానిక తహసిల్దార్ పి. ఆంజనేయులు తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. మద్యం దుకాణాలు మూసివేసి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు వరుసలో నిలబడిన వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. ఈ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మధ్యనే పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్త వహించండి



**భీమదేవరపల్లి మే 27 (నినాదం న్యూస్):**
ఖరీఫ్ పంట సాగుకు సిద్ధమవుతున్న రైతులు విత్తన కొనుగోలులో జాగ్రత్త వహించాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం, విశ్వనాథకాలనీ, మాణిక్యాపూర్, వంగర, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, మల్లారం, రసూల్పల్లి, వీర్లగడ్డ తండా గ్రామాలలో విత్తన కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడిఎ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వదులు, తెల్ల గుడ్డ సంచులలో ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని రైతులకు తెలిపారు. తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు. రశీదు, విత్తనాల ప్యాకెట్ పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ప్రశాంత్, నాగరాజు, క్రిసోలైట్, ఆషాదీవ్, కమల్ హసన్, ఎటిఎం బిందు, పంచాయితీ కార్యదర్శులు సంపత్, వినయ్, వెంకటేష్, శ్రీనాథ్,రాజ్ కుమార్, శ్రీనివాస్, సదానందం, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్య శిబిరం



**కరీంనగర్, మే 27 (నినాదం న్యూస్):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యములో సోమవారం కరీంనగర్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర అనాధ వయే వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో వయో వృద్ధులకు బీపీ, షుగర్ టెస్ట్ లు నిర్వహించి, మందులు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... తరచూ ప్రమాదాల బారిన పడి, తీవ్ర అనారోగ్య సమస్యలతో రోగాల బారిన పడి చికిత్స సమయంలో రక్తం అందక రోగులు మృత్యువు బారిన పడుతున్నారు. కావున ఆరోగ్య వంతులు, యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండాల కేశవరెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. ఏం.ఏల్. ఏన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య



**ధర్మారం మే 27 ( నినాదం న్యూస్):**
మండలంలోని ఖానంపల్లి గ్రామానికి చెందిన ఆరే మహేష్ ( 21 సం,) గౌడ్ , కడుపు నొప్పి భరించలేక తన జీవితం పై విరక్తి చెంది ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోగా, వెంటనే అతడిని, హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కి తరలించి, చికిత్స అందించగా నిన్న రాత్రి మరణించాడని అతని తండ్రి ఆరే సత్తయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ, ఒక ప్రకటనలో తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కార్పోరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మే 27 (నినాదం న్యూస్):**
కె.వి.ఎస్ గార్డెన్ లో గిరిబాబు కుమార్తె శ్రావ్య ఆఫ్ సారి ఫంక్షన్ లో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయి నేత, సింగర్ మల్లేష్, మురళీకృష్ణ, మహేందర్ రెడ్డి లతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## ఆలయ అభివృద్ధి కోసం కృషి



**అల్వాల్, మే 27 (నినాదం న్యూస్)**
అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బోలారంలో మహాత్మా గాంధీ విగ్రహం వెనుక శ్రీ మహా గణపతి దేవస్థానంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త మేడ్చల్ మల్కాజిగిరి మానవ హక్కుల పోషకుడు శ్రీ నరహరి రావు తెలిపారు. ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు.అభిషేకాలు ప్రతి పౌర్ణమికి సమోహిక సత్యనారాయణ వ్రతం అన్నదానం జరుగుతుంది, భక్తులు అందరు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. దీని కోసం భక్తులు ఎలాంటి టిక్కెట్టు చెల్లించాల్సిన అవసరం లేదు అని కోరరు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంకు ప్రొఫెసర్ కోదండరాంకు ఆహ్వానం



**అల్వాల్, మే 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్గిరి నియోజకవర్గం టీజేఎస్ నాయకులు మచ్చ బొల్లారం ఉద్యమకారులు కలిసి రాబోయే రెండవ తారీకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ నాయకుడు కోదండరాం బొల్లారంలో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సభకు ఆహ్వానించడం జరిగిందని వారు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు ఏర్పుల దయాకర్, రెడ్డిపల్లి శ్రీనివాస్, పుట్నాల కృష్ణ, గణేష్ పాల్గొన్నారు

## బస్తీలో సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**అల్వాల్, మే 27 (నినాదం న్యూస్):**
తమ బస్తీలో అభివృద్ధితో పాటు మౌలికవసతులు కల్పించాలని, ముఖ్యంగా అంతర్గత మురికి కాలువలు, విద్యుత్తు సిమెంటు స్తంభాల ఏర్పాటు, బోర్ వెల్ మరమ్మతు సమస్యలు పరిష్కరించాలని అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి లాలాషా బస్తి వాసులు కోరారు. సోమవారం మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వారు వినతిపత్రం అందజేశారు. అందుకుగాను సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆతిక్ పాషా, జావేద్, అఫ్జల్, లాలాషా బస్తి వాసులు సికిందర్, గౌసుద్దీన్, రషీద్, యాస్మిన్, ఇమ్రాన్, సాదిక్, ఆజాం, కాజా పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎమెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- ఖమ్మంలో 65.54 శాతం
- భద్రాద్రి కొత్తగూడెంలో 68.05 శాతం పోలింగ్
- ఓట్లు వేయించుకోవడానికి పోటీపడిన ప్రధాన పార్టీలు
- పోలింగ్ కేంద్రాల చెంతనే నోట్ల పంపిణీ





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :**
ఖమ్మం - వరంగల్ - నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఖమ్మ జిల్లాలో 65.54 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 68.05 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. టేకులపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 251, 252 నంబర్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సందర్శించి ఓటర్లకి సౌకర్యాలను పరిశీలించారు. ఓటింగ్ సరళిని పరిశీలించి పోలింగ్ శాతం తదితర వివరాలు ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ డ్యూటీ అధికారులు, సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయించి పోలింగ్ ముగిసిన తర్వాత బందోబస్తు నడుమ బ్యాలెట్ బాక్సులు తరలించాలని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ కొత్తగూడెం పట్టణంలోని రామచంద్ర హైస్కూల్, సింగరేణి స్కూల్ నందు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నిన్నటివరకు ఓటర్ల ఇళ్ళచుట్టూ తిరిగిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పోలింగ్ కేంద్రాల సమీపంలో స్లిప్‌ల పంపిణీ శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఓటు వేయడానికి వచ్చిన వారిని చివరిసారిగా కలిసి తమ అభ్యర్థికే ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఓటుకు నోటు పంపిణీ చేసినట్లు సమాచారం. ఉదయం మందకొడిగా ఆరంభమైన పోలింగ్ మధ్యాహ్నానికి కాస్త ఊపందుకుంది. ఓటు వేయడానికి వచ్చిన పట్టభద్రుల్లో చాలామంది ఎవరు వచ్చి ఏమి ఇస్తారో అని పోలింగ్ కేంద్రాలకు సమీపంలో తిరుగుతూ ఎదురుచూశారు. ఓటుకి నోటు అందిన తర్వాతనే చాలామంది ఉత్సాహంగా వెళ్ళి ఓటేసినట్లు తెలుస్తోంది. నిరుద్యోగ పట్టభద్రుల సంగతి అటుంచితే నెల జీతం లక్షలు తీసుకునే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఓటుకు నోటు అడిగి మరీ తీసుకొని ఓటేసినట్లు సమాచారం.డబ్బులు తీసుకున్న వారికే పట్టభద్రులు ఓట్లేసి న్యాయం చేసినట్లు ఓటింగ్ సరళి కనిపించింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఖమ్మం కలెక్టరేట్



**ఖమ్మం ప్రతినిధి మే 27(నినాదం న్యూస్):**
శాసనమండలి వరంగల్-ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికల సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 332 లో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ దంపతులు.

## ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి : ఎంఈఓ



**కారేపల్లి, మే 27 (నినాదం న్యూస్):**
ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని ఎంఈఓ జయరాజు పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు దంపతులకు సూచించారు. కారేపల్లి మండల కేంద్రంలోని జడల కాంప్లెక్స్ లో ఈ విద్యా సంవత్సరం నుండి నడిచే కే.వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎంఈఓ సోమవారం సందర్శించారు. తరగతి గదులు, ప్రభుత్వ గైడ్లైన్స్ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నియమ నిబంధనల అనుగుణంగా పాఠశాల నడిపించాలని, అన్ని రకాల ఏర్పాట్లు కల్పించాలని తెలిపారు. టీచింగ్ కు క్వాలిఫై కలిగిన సిబ్బంది నియమించాలని సూచించారు. పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ ను కె.వి విద్యాలయం కరస్పాండెంట్ వాంకుడోత్ కోటేశ్వరావు దంపతులు పూల బొకే ను అందించి స్వాగతం పలికారు..

## పోలింగ్ సరళిని పరిశీలించిన మండల అధికారులు

### -కారేపల్లిలో 63 శాతం ఎమ్మెల్సీ పోలింగ్



**కారేపల్లి, మే 27 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కారేపల్లి మండల సీఐ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేష్ కుమార్, ఎస్సై రాజారాం పరిశీలించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు సమాచారం అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఓటర్లు ప్రశాంతంగా తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు. కారేపల్లి మండలంలో 63 శాతం ఎమ్మెల్సీ ఓటింగ్ పోలైనట్టు తెలియజేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ

### -ఓటు వేసిన కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, మే 27, ( నినాదం న్యూస్):**
ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లు ఉన్నది, అప్పటికి ఎంతమంది ఓటుహక్కు వినియోగించుకున్నది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం బయట పోలింగ్ ప్రక్రియ విధానం, ఎలా ఓటు వేయాలో వివరిస్తూ తయారుచేసిన ఫ్లెక్సీ ని పరిశీలించారు. ఓటు ప్రాధాన్యతాక్రమంలో వేయాలి కాబట్టి, ఓటు ఇన్వాలిడ్ అవకుండా ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. పట్టభద్రులు ఓటర్లు కనుక, వారు చైతన్యవంతులని, విషయజ్ఞానం ఉన్నవారని అన్నారు. నమోదైన పట్టభద్రులందరు ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో 15 సెక్టార్లను ఏర్పాటు చేసి, ఆర్మ్ గార్డ్ తో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు, పోలింగ్ అనంతరం, ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి, తిరిగి రిసిప్షన్ కేంద్రానికి చేరుకొని, అక్కడి నుండి నల్గొండలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలకు భద్రత నడుమ తరలిస్తామని ఆయన అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**ఆళ్లపల్లి మే 27 నినాదం న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల పోలింగ్ ఆళ్లపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ బూతులలో సోమవారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. 237 ఓటర్లుకు గాను194 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## రాయల వెంకట శేషగిరిరావుకు ఎంపీ నామ నివాళి



**ఖమ్మం ప్రతినిధి మే 27(నినాదం న్యూస్):**
డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశ దిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి ప్రజలకు చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో పని చేసినప్పటి నుంచి రాయలతో తనకున్న అనుబంధాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. రాయల నిబద్ధత గల రాజకీయ నాయకుడని కొని యాడారు. వివిధ పదవుల ద్వారా రాయల ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి ఎంతో సేవ చేసి, తనదైన ముద్ర వేశారని అన్నారు. రాయల పార్టీకి ఎనలేని సేవలు అందిం చారని అన్నారు. ఎల్లప్పుడు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని కార్య కర్తలకు సూచించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీలో చేరి.వివిధ పదవుల ద్వారా రాయల శేషగిరిరావు ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. చనిపోయేంత వరకు రైతు పక్షపాతిగా ఉంటూ రైతాంగ సమస్యలపై అలుపెరగనిపోరాటం చేశారని, రైతుల కోసం ఎంతో శ్రమించారని చెప్పారు. టీడీపీలో ఉన్న ప్పుడు తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షునిగా రైతుల కోసం పాటుపడ్డారని చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్ గా పని చేశారన్నారు. తర్వాత 2019 నుంచి 2023 వరకు డీసీఎంఎస్ ఛైర్మన్ గా పని చేసి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన నేత రాయల అని నామ కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆద్యాంతం శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు నామ నాగేశ్వ రరావు పేర్కొన్నారు. శేషగిరిరావు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియల్లో స్వయంగా పాడె మోసి, కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### -ఉత్సాహంగా పాల్గొన్న పట్టభద్రులు

### -68 శాతం పోలింగ్



**మణుగూరు మే 27( నినాదం న్యూస్) :**
పినపాక నియోజకవర్గం లో ఏడు మండలాల్లో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పట్టభద్రులు 68% ఓటు హక్కును వినియోగించుకున్నారు. పినపాక మండలంలో మొత్తం పట్టభద్రులు అభ్యర్థులు 828 మంది ఉండగా అందులో పురుషులు 4 0 9 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకోగా. ఇందులో మహిళలు 238 మంది మొత్తం 647 మంది పట్టభద్రులు వారి వారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకొని పోలింగ్ బూత్ కి 200 మీటర్ల దూరంలో అన్ని రాజకీయ పార్టీలు క్యాంపులు ఏర్పాటు చేసి ఓటు వేసే పట్టభద్రులకు విస్తృతంగా ప్రచారం చేశారు. కానీ బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలు బిజెపి పార్టీ విస్తృతంగా ప్రచారం నిర్వహించి నోటుకు ఓటుకు లొంగకుండా నిర్భయంగా నిజాయితీగా ఓటు వేయాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలో ప్రచారం చేయగా. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటుకు 500 ఇచ్చి పట్టబద్రులని ప్రలోభాలకు గురి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మిగతా బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఎటువంటి ప్రలోభాలు లోనవ్వకుండా ఓటర్స్ ను ఒత్తిడి చేయకుండా నిజాయితీగా పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని వారికే ఓటేయాలని అభ్యర్థించారు.

## పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు ఘన నివాళులు



**కంభం ప్రతినిధి మే 27(నినాదం న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.ఆనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ రూపశిల్పి, భారత తొలి ప్రధాని భారత దేశ అభివృద్ధికి బీజాలు వేసిన గొప్ప పరిపాలన దక్షుడు దివంగత నేత భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కొనియాడారు. నెహ్రూ గారు వారి జీవితమంతా స్వాతంత్ర్య ఉద్యమం ద్వారా ఆధునిక భారతదేశ నిర్మాణం చెసి,ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని స్థాపించడానికి మరియు రాజ్యాంగానికి పునాది వేసి జాతికి అంకితం చేశారు, నెహ్రూ గారికి చిన్న పిల్లలు అంటే అమితమైన ప్రేమ అందుకే నెహ్రూ గారి పుట్టినరోజు బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని అలాగే నెహ్రూ గారిని చాచా నెహ్రూగా పిలిచే వారని, మనందరం వారు చూపిన బాటలో నడవటమే మనం వారికిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిద్దంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కామా అశోక్,ముదుముంతల గంగరాజు యాదవ్, నగర సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,సంపటం నర్సింహారావు,గజ్జి సూర్యనారాయణ,మహమూద్, వాసిం, జాని, రజీ, మాజి సర్పంచ్ వేణు, నగర కాంగ్రెస్ నాయకులు జాని, సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## లోక్సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లకు కావలసిన చర్యలు చేపట్టాలి

- భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్



**ఖమ్మం, మే 27, ( నినాదం న్యూస్ ):**
లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు గ్యానేష్ కుమార్, డా. సుక్ భీర్ సింగ్ సంధులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, ఖమ్మం నూతన కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంచి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హల్ కు ఇవిఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివిప్యాట్ లెక్కింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు వీడ్కోలు పలికిన ఎన్నికల సిబ్బంది



**మణుగూరు మే 27( నినాదం న్యూస్) :** మణుగూరు లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులకు సిబ్బంది పోలీసులు వీడ్కోలు పలుకుతున్నారు. సోమవారం మణుగూరు జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో జరిగిన ఎన్నికల బూతు ఆవరణంలో ఎన్నికల అధికారులకు వీడ్కోలు పలుకుతున్న సిబ్బంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో ఎన్నికల అధికారులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అసలే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో ఎన్నికలను నాలుగు గంటలకే ముగించేశారు. కరకగూడెం పినపాక గుండాల అల్లపల్లి మండలాల్లో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో అధికారులు సిబ్బంది పోలీసులు ఒకరినొకరు వీడ్కోలు పలుకొని సంతోషం వెలిబుచ్చుకున్నారు. ఆ తర్వాత ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లను తరలించే ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు సహకరించడంతో బ్యాలెట్ బాక్స్ లు కూడా ప్రశాంతంగా స్ట్రాంగ్ రూమ్ కి తరలించారు. మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏడుల బయ్యారం కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికల ప్రశాంతంగా ముగిసినట్టు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించినందుకు మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి ఎన్నికల సిబ్బందికి ఎన్నికల అధికారులకు అభినందనలు తెలియజేశారు .

## కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి

**చేవెళ్ల మే 27 ( నినాదం న్యూస్):-** కరెంటు షాక్ తగిలి నీటి సంపులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ చోటుచేసుకుంది. రాజు తండ్రి గోపాల్, వయస్సు (32) సొంత గ్రామం మార్గవానికుంట తండా,టేక్మల్ మండలం,మెదక్ జిల్లా. బతుకుదెరువు కోసం దాదాపు మూడు నెలల క్రితం చేవెళ్ల పట్టణ కేంద్రం లోని టీచర్స్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. కుటుంబ పోషణ నిమిత్తం రోజు కూలి పని చేసేవాడు. సోమవారం ఉదయం అందాజ 11:30 నిమిషాలు అదే ఇంట్లో గల నీటి సంపులో నీళ్లు తోడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న మోటార్ స్విచ్ కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు

**IN THE COURT OF THE HON'BLE Ist ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJIGIRI DISTRICT AT: KUSHAIGUDA**

O.S.NO. 378 OF 2024

**BETWEEN:**

1. ShanalaGnaneshwar. S/o. S. Shankaraiah, Rio. 12-1-1143/10, North Lalaguda, Sheshapahadi, Secunderabad-500017.

2. Shanala Venkatesh, Sto. S.Shankaraiah, R/o. 10-445/2. Prem Vijay Nagar Colony. New MirazlugudaMalkajgiri, Near Raghavendra Medical Shop, Hyderabad.

3. ShanalaUmesh, S/o. S.Shankaraiah, R/o. 10-443/10, North Lalaguda, Sheshapahadi, Secunderabad-500017.

4. ShanalaRamu, S/o. S.Shankaraiah, R/o. P.V.N. Colony, Mirjalguda, Malkajgiri. Secunderabad.

5. Vemulakonda Padma, S/o Shankaraiah W/o. Vemulakonda Venkatesh Chary. R/6, 1-16/A, GurramGuda, Saroornagar, Nadargul (Rural) RR District.

6. Smt. VadlaManjula, S/o Shankaraiah, W/o. VadlaMuthyalu. Rio. H.No. 2-91A, Shankarampet Mandal, Gavalpalle, Medak.

...Plaintiffs

**AND**

1. The Thasildhar, MRO, Keesara Mandal, Medchal-Malkajigiri District.
2. All concerned

.... Defendants

Please take notice that the above suit OS No.378 of 2024 filed to declare plaintiffs as absolute owners of the suit schedule property as legal heirs and successors of the deceased Late Sri Shankaraiah and late Smt. Lakshmi of the suit schedule property mentioned below, and all other legal purposes. The above suit is posted on 7-6-2024 for your appearance or through your Advocate if any objections in the below given schedule of properties the above said suit in the said Court at 10:30 am. if you fail to attend the above Court on the said date matter will be decided in your absence.

**SCHEDULE OF PROPERTY:** All that an open plot No. 605 in Sy nos, 277 to 284, admeasuring 267 sq-yards, situated at Rampalle village. Keesara, Medchal-Malkajgiri District, and bounded by:
East: Plot no. 606.
West Plot No. 604.
North Plot No. 538,
South 30 feet wide road,

**(BY ORDER OF THE COURT)**
A.Raji Reddy,
Advocate
Office at 1-1-336/35.
Vivek Nagar, Chikkdapally
Hyderabad - 500020

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎన్నికలు

- కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా 73.73 శాతం పోలింగ్ నమోదు
- మూడు పార్టీల మధ్య త్రిముఖ పోరు..
- స్వతంత్ర అభ్యర్థికి సైతం భారీగానే ఓట్లు నమోదు..
- విజయ అవకాశాలపై ఎవరికి వారే ఊహాగానాలు





**కోదాడ,మే 27(నినాదం న్యూస్):** ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 73.73శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. డివిజన్‌లో మొత్తం 22 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో మొత్తం 12185 మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల ఓట్లు 8120కాగా మహిళలవి 4065 ఓట్లు ఉన్నవి. ఇందులో మొత్తం 8984 మంది పట్ట బద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పురుషులు 6070 మహిళలు 2914 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్లు ఉత్సాహం కనబరిచారు. కోదాడ పట్టణంలోని ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ పట్టణ సిఐ రాము ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధితో కేంద్రాల వద్ద ఓటర్లు గుమి కూడకుండా చేపట్టిన చర్యలు ఉపయోగపడింది. పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులు బయట ఓటర్లకు పోలింగ్ చిట్టీలను అందజేస్తూ తమ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.....ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. మధ్యాహ్న వరకు కొంత నెమ్మదిగా కొనసాగిన ఓటింగ్ మధ్యాహ్నం తర్వాత ఊపందుకుంది. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని పార్టీల హడావుడి కనిపించింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ల కు మధ్య త్రిముక పోరు నడిచింది. మూడు పార్టీలు పట్టభద్రులను ప్రభావితం చేశాయి. దీంతో ఓటర్లు ఎవరికి ఓటు వేశారు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. మూడు పార్టీలకు భారీగానే ఓట్లు నమోదు అయినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా వరంగల్ జిల్లాకు చెందిన మరొక స్వతంత్ర అభ్యర్థి కి సైతం మూడు పార్టీలకు దీటుగా ఓట్లు పడ్డట్టు తెలుస్తుంది. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలను అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో కోదాడ పట్టణంతో పాటు మండల కేంద్రాలలో భారీ సంఖ్యలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు సందడి చేశారు. ఈ ఉప వెనుక ఈ ఉప ఎన్నిక పలితాలు జూన్ 5వ వెలుబడునుంది.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**డోర్నకల్ మే 27(నినాదం న్యూస్):** మహుబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని మూలమరితండ వాసి పాలేరు వాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మరిపెడ మున్సిపాలిటీ మందుల బజార్ సమీపంలో కానిస్టేబుల్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు ఎస్సై తహర్ బాబా తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు తప్పవని తెలిపారు..

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ చరణ్ గౌడ్




**కేసముద్రం మే 27 (నినాదం న్యూస్):** సోమవారం జరిగిన పట్టభద్రుల ఉప ఎన్నికలో తన ఎమ్మెల్సీ ఓటును కేసముద్రం జూనియర్ కాలేజీ పోలింగ్ బూత్‌లో ఓటు వేసి భారత రాజ్యాంగ హక్కును వినియోగిం చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ పెరుమాండ్ల చరణ్ గౌడ్ అనంతరం ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటు వినియోగించుకోవడం ఆనందంగా ఉంది..



**కోదాడ,మే 27(నినాదం న్యూస్):** కోదాడలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రశాంతంగా ముగిసాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు దూర ప్రాంతాల నుండి కూడా యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా స్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలని పలువురు యువతి, యువకులు అభిప్రాయప డ్డారు. అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన శెట్టి వరుణ్ కుమార్ నాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ... మొదటిసారిగా డాక్టర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును నిష్పక్షపాతంగా, ప్రలోభా లకు గురి కాకుండా బంగారు వ్యవస్థను రూపొందించుకోగల మని అర్హులైన పట్టబద్రులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే ,ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్



**మిర్యాలగూడ.మే 27(నినాదం న్యూస్):** పట్టబద్రుల ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం జరిగిన పోలింగ్ లో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**కోదాడ,మే 27 (నినాదం న్యూస్):** కోదాడ డివిజన్ కేంద్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల. జగదీష్ రెడ్డి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం.మల్లయ్య యాదవ్ తో కలిసి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పట్టభద్రులు,కార్యకర్తలతో మాట్లాడి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. ఓటింగ్ సరళిని స్థానిక పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కుక్కడపు.బాబు, రామినేని. శ్రీనివాసరావు, సాదిక్, అబ్బు, నరేష్ తదితరులు పాల్గొన్నారు....



## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు



**నాంపల్లి మే 27 (నినాదం న్యూస్ ):** నాంపల్లి మండలం నుంచి చండూరుకు వెళ్లే బీటీ రహదారిని అనుకోని రోడ్డుకు సమాంతరంగా విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ పెద్దాపురం గ్రామంలో ప్రమాదకరంగా ఉంది.. భూమికి సమాంతరంగా ఉన్నటువంటి ట్రాన్స్ఫుర్మర్ చిన్నపిల్లలకు సైతం అందే విధంగా ఉండటంతో స్థానికులు వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. రోడ్డుకు అనుకోని ఉన్న ట్రాన్స్ఫుర్మర్ చూసి అక్కడకు వచ్చేసరికి బిక్కు బిక్కు మంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణిస్తున్నారని ప్రజలు తెలిపారు. ఇటీవల్లా బంగారిగడ్డ నుంచి నాంపల్లి వరకు సుమారు పదహారు కిలోమీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులతో మంజూరు చేయగా సదరు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ వీటి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎత్తు పెరగడంతో రహదారికి సమీపాన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ సమాంతరంగా ప్రమాదకరంగా ఉందాని, విద్యుత్ ట్రాన్స్ఫుర్మర్ ను, విద్యుత్ స్తంభాలను ప్రమాదాలు జరగకుండా ఎత్తయిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందాని, అదేవిధంగా విద్యుత్ స్తంభాలను రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు పదేపడుతున్నారు.

## కేసముద్రంలో పోటెత్తిన మహిళా ఓటర్లు





- మండలంలో 73 శాతం పోలింగ్
- ఎస్ఐ వంశీదర్ బందోబస్తు మధ్య పోలింగ్ ప్రశాంతం

**కేసముద్రం, మే 27, (నినాదం న్యూస్):** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినది. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులు ఉదయాన్నే పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో ఓటు వేసేందుకు మహిళా ఓటర్లు బారులు తీరారు. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ సాయంత్రం 4గంలకు ముగిసింది. ఈ 3 ఉమ్మడి జిల్లాల్లోని 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో సుమారు 4,65,000ల పట్టభద్రుల ఓట్లు వున్నాయి. జూన్ 5న ఓట్ల లెక్కింపు ఉండనుంది. కేసముద్రము మండల పరిధి లో 2354 ఓట్లు ఉండగా, 73 శాతంతో 1726 ఓట్లు పొలైనాయి మండల కేంద్రము లోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 బూత్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం 8గంల నుండీ సాయింత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది.

## వేగవంతంగా డీసిల్టేషన్ పనులను పూర్తిచేయండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్):** వేగవంతంగా డిసిల్టేషన్ (పూడికతీత) పనులను పూర్తిచేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.క్షేత్ర స్థాయి తనిఖీల్లో భాగంగా సోమవారం కమీషనర్ పోతన రోడ్డు ప్రాంతం తో పాటు బల్దియా ఇండోర్ స్టేడియం వెనుక వైపు ప్రాంతం తో పాటు మ్యూజికల్ గార్డెన్ వైపు గల నాలా ను పరిశీలించిన కమీషనర్. వర్షాకాలం నేపధ్యం లో వేగంగా పూడిక తీత పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పెద్దమ్మ గడ్డ ప్రాంతం లోని పాలెం పాఠశాల ను సందర్శించి పనులు కొనసాగుతున్న తీరును హెడ్ మాస్టర్‌ను అడిగి తెలుసుకుని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజయ్య, డిఈ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాం

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్) :** జిల్లాలో పట్టపద్రుల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. అన్ని డివిజన్ లలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పురుషులు 25447 , మహిళలు 12222 ఓటు హక్కు వినియోగించుకున్నారని జిల్లాలో మొత్తం 73.15 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. ఏ ఆర్ ఓల ఆధ్వర్యంలో సెక్టర్ అధికారుల సమక్షంలో పటిష్ట భద్రతల నడుమ 16 రూట్ల వాహనాల ద్వారా స్ట్రాంగ్ రూములలో బాక్సులను భద్రపరచడం జరిగిందని పేర్కొన్నారు పట్టభద్రుల ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ,అదనపు ఎస్పి నాగేశ్వర రావు, ఆర్డీవో వేణుమాధవ్, తాహసిల్దార్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు వేసిన మార్కెట్ చైర్మన్



**నూతనకల్ మే 27నినాదం న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఖమ్మం,నల్లగొండ,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నూతనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 445 నెంబర్ పోలింగ్ బూతులో అయిన ఓటు వేశారు . ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 1335 మంది ఓటర్లు ఉండగా 964 ఓట్లు నమోదయ్యాయి. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల తదనంతరం కొనసాగింది. ఈ ఎన్నికల్లో పోలిన ఓట్లును లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**చింతపల్లి, మే 27 (నినాదం న్యూస్):** వరంగల్, ఖమ్మం, నల్గొండ, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 1486 పట్టభద్రుల ఓటర్లు నమోదు కాగా అందులో 1029 మంది పురుషులు, 457 మంది స్త్రీలు ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశా లలో రెండు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. 588 బూత్ లో 761 మంది ఓటర్లు ఉం డగా 426 మంది పురుషులు, 184 మంది స్త్రీలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా 589 బూత్‌లో 411 మంది పురుషులు, 148 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1486 మంది ఓటర్లకుగాను 1169 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 78 శాతం పోలింగ్ జరిగినట్లు తాసిల్దార్ విజయ కుమార్ తెలిపారు. ఎస్సై భీమనమోని యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## నకిలీ పత్తి విత్తనాలు రవాణా..

- నలుగురు అరెస్టు .. 260 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం
- డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, మే 27(నినాదం న్యూస్):** నకిలీ ప్రత్తి విత్తనాలు రవాణ చేస్తున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుండి సుమారు రూ.5లక్షల విలువైనన 260 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డీఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. సోమవారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఎస్పి చందన దీప్తి ఆదేశాలమేరకు నకిలీలు అరికట్టడంలో భాగంగా ఈ నెల 25న ఉదయం 10గంటలకు పట్టణంలోని ఈదులగూడ చౌరాస్తాకు ఒన్ టౌన్ పోలీస్ వెళ్లగా పోలీసులను చూసి ఒక వ్యక్తి అతని వద్ద ఆరు తెల్లని బస్తాలు వదిలి వదిలి పారిపోయాడని తెలిపారు. తెల్ల బస్తాలలో ఉన్న వాటి గురించి పరిశీలించేందుకు ఎంఎఒను పిలిపించి నకిలీ విత్తనాలు అని నిర్ధారించిన తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. దర్యాప్తు చేస్తుండగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వద్ద గ్రంధవల్ల శ్రీరంగను పట్టుకుని విచారించగా గునుగుంట్ల వీర మణికంఠ అలియాస్ అయ్యప్ప, ముంద్రు మల్లిఖార్జున్ అలియాస్ అనిల్ చౌదరి, కోట సాంబశివరావు గురించి వివరించాడ న్నారు. వాడపల్లి చెక్ పోస్టు వద్ద నకిలీ విత్తనాల వ్యాపారులను కలవడానికి వెళ్లనున్నట్టు తెలిపారన్నారు.ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరం ఒప్పుకున్నారా న్నారని వారి నుండి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని, అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామని తెలిపారు. ఒకడు పరారీలో ఉన్నాడన్నారు. పెండ్యాల జగదీశ్వర్ రావు నుండి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసే వారని తెలిపారు. మంద్రు మల్లిఖార్జున్ అలియాస్ అనిల్ చౌదరి పై మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో 3, తాండూరు ఒక కేసు, కోట సాంబశివరావు పై భీమిలి, కన్నేపల్లి పోలీస్ స్టేషన్లలో కాసులున్నాయని ఆయన అన్నారు. కేసును ఛేదించిన డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.సుధాకర్, ఎస్ఐ ఎం. రవికుమార్, కానిస్టేబుల్స్ ఎస్.వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్, పీ. నాగరాజులను ఎస్పీ చందనదీప్తి అభినందించి క్యాష్ రివార్డును ప్రకటించారు.

## సెల్‌ఫోన్‌ల అప్పగింత...



**కాటారం మే 27 (నినాదం న్యూస్) :** పోగొట్టుకున్న ఫోన్ల ను అప్పగించడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు యంత్రాంగం చురుకైన పాత్రను పోషిస్తుంది. ఇందులో భాగంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి వారికి అప్పగించినట్లు కాటారం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మ్యాక అభినవ్ తెలిపారు. పోలీసు శాఖ ఆచరణాత్మకంగా అడుగులు వేస్తున్న సాంకేతిక పరిజ్ఞానం సి ఈ ఐ ఆర్ తో పోగొట్టుకున్న ఫోన్లను అనతి కాలం లోనే వెతికి బాదితులకు అందజే యడం జరుగుతుంది. ఈ విషయంలో కాటారం పోలీసులు త్వరితగతిన బాధితులకు సేవలు అందించడంలో చూపెడుతున్న చొరవను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## ఓటింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు



**మిర్యాలగూడ, మే 27(నినాదం న్యూస్)** వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు లు పరిశీలించారు. స్థానిక నేతలతో కలిసి పట్టణ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, రాష్ట్ర పార్టీ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి తదితరులున్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యంపై తక్షణమే దృష్టి సారించాలి

## కలెక్టర్ తేజస్సు నందలాల్ పవర్





**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్)** వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు ఉదయం 8 గంటలలోపు క్షేత్ర స్థాయికి వెళ్లి పనులను పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది అందరూ సమన్వయం తో పని చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నరేగా పనులతోపాటు, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి జాబితా తయారు చేసి డీఆర్డీఓ కు సమర్పించాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓల, ఎంపీఓలు వారంలో ఐదు గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ అన్ని రకాల రికార్డులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఇన్స్పెక్షన్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్డిఓ నాగేంద్రం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జగదీష్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్)** ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టపద్రుల ఎన్నికలలో భాగంగా సోమవారం మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు.

## 64.58 శాతం పోలింగ్ నమోదు

### పరిశీలించిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు



**మిర్యాలగూడ, మే 27(నినాదం న్యూస్)**నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉపఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 64.58 శాతం పోలింగ్ జరిగింది. డివిజన్ ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం12 గంటలవరకు డివిజన్ పరిధిలోని 28 పోలింగ్ కేంద్రాలలో 24,320 మంది పట్టభద్ర ఓటర్లకు గాను 6,659 మంది ఓటు వేయగా 27.38 శాతం నమోదైంది. మధ్యాహ్నం 2 గంటల వరకు 11,393 మంది ఓటు వేయగా 46.86 శాతం నమోదు అయ్యింది. ఓటింగ్ ముగిసే సమయానికి 4 గంటల వరకు సుమారు మంది ఓటు వేయగా శాతం నమోదు అయ్యింది. డివిజన్ పరిధిలోని 24,320 మంది ఓటర్లలో 9,940 మంది పురుషులు, 5,766 మంది మహిళలు మొత్తం 15,706 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 64.58 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ సరళిని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ టీ.పూర్ణచందర్ రావు పరిశీలించారు. స్థానిక బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 511, 512, 513 పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలోని 509, 510 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట స్థానిక మిర్యాలగూడ, వేములపల్లి తహశీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎస్ఐలు మోహన్ బాబు, శీనునాయక్ ఉన్నారు.

## ఓటు వినియోగించుకున్న వారికి మాజీ ఎమ్మెల్యే అభినందనలు



**మిర్యాలగూడ, మే 27(నినాదం న్యూస్)** వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా 19 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల ఓటును వినియోగించుకున్న వారందరిని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు అభినందించారు. అదేవిధంగా పట్టపత్రిలో ఉప ఎన్నికల పోలింగ్ కోసం బిఆర్ఎస్ పార్టీ తరఫున కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

### - మంథని ఆర్డీఓ హనుమానాయక్



**రామగిరి మే 27 నినాదం న్యూస్:** ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ అన్నారు. సోమవారం రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ధరణిపై సమీక్ష నిర్వహించారు. మంథని మండలంలో 95 దరఖాస్తులు, రామగిరి లో 10, కమాన్‌పూర్‌లో 30, ముత్తా రంలో 6 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిని పరిశీలించి పరిష్కరి స్తామని తెలిపారు. నాలా విత్ అవుట్ పీ.పీ.బి, టీ.ఎం-33, పాస్ బుక్ కరెక్షన్, పేరు మార్పులు, కోర్టు కేసులు ఆర్డీవో పరిధిలోకి వచ్చాయని, గ్రీవెన్స్ ల్యాండ్ మ్యాటర్స్ (జీ.ఎల్.ఎం) తహసీల్దార్ పరిధిలోకి చేర్చడం జరిగింది అని తెలిపారు. జాతీయ రహదారి భూసేకరణ పై రివ్యూ చేశారు. కుల,నివాస సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు విచారణజరిపి జారీచేయలని ఆర్డీఓ సూచించారు. అక్రమంగా మైనింగ్ ,మట్టి తరలింపులపై నిఘా ఉందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బోర్కారి రామచందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పొనగంటి సంపత్, ఆర్.ఐ పొట్ట రాజబాబు, అర్.నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగించుకున్న కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 27 ( నినాదం న్యూస్):** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, పట్టబద్రుల ఎన్నికలలో భాగంగా సోమవారం 44వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశ్నించే గొంతుకగా నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేసే తీన్మార్ మల్లన్న గెలుస్తారని ఆకాంక్షించారు. ఓటు ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.

## వనపర్తి నేల మరిచిపోలేని వ్యక్తి జవహార్‌లాల్ నెహ్రూ

### ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్)** భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నీ వనపర్తి నేల ఎల్లప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు 1959 అక్టోబర్ 11న మొదటి ప్రధానమంత్రి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని నంది హిల్స్లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రధానమంత్రిగా కొనసాగిన జవహర్లాల్ నెహ్రూ కి చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు ధీర్ల సత్యం, జంపన్న, కృష్ణ బాబు, యాదగిరి, మధు గౌడ్, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మైనార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రహీం, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, చుక్కరాజు బొంబాయి మన్నెంకొండ నందిమల్ల చంద్రమౌళి, లతీఫ్, కో ఆప్షన్ నెంబర్ కైరున్ షఫీ, ఎంపీటీసీ నాగరాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సూక్ష్మ కళాకారుడు నరేష్‌చారికి విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు



**కోదాడ,మే 27(నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్ చారి విశ్వకర్మ లెజెండ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా సోమవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నరేష్ చారి కి విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ పెంతోట సోము సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాధుల పుష్పగిరి అవార్డును అందజేశారు. సూక్ష్మ కళాకారుడు చారికి ఈ అవార్డు పొందడం పట్ల కోదాడకు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కటకటాలే...

### ఫర్టిలైజర్ దుఖానాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాటారం డిఎస్పి





**కాటారం మే 27 నినాదం న్యూస్):** కల్తీ విత్తనాలు ఎరువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని,పీడీ యాక్టు నమోదు చేస్తామని కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కాటారం మండలం కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్,పెస్టిసైడ్స్, సీడ్స్, రైతు ఉత్పత్తి సంబంధిత దుకాణాలను ఆయన కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా దుకాణదారులకు పలు సూచనలు చేశారు. రైతులకు అమ్మిన సరుకు రసీదులు అందజేయాలని, నాణ్యతలోపం లేకుండా సేవలు అందించాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దుకాణదారులు సహకరించాలని కోరారు కల్తీ విక్రయాలుజరిగినట్లయితే చట్టపరమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసుల వెంట వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్రీడాకారులకు పండ్ల పంపిణీ..



**సుల్తానాబాద్, మే 27 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశా రు. ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మినీస్టేడియంలో అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ కోచ్‌గా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌ను పెద్దపల్లి వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సందర్శించి క్రీడాకారులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల పట్ల అవగాహన కల్పించి క్రీడలు ఆడడం వల్ల విద్య ఉద్యోగ అవకాశాల్లో ప్ర భుత్వం నుంచి 2% స్పోర్ట్స్ కోట కూడా ఇవ్వడం జరుగుతుంది క్రీడాకారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పేట టీఎస్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ వెల్పే సురేందర్ సంఘ బాధ్యులు దాసరి రమేష్, తాంద్ర ప్రణయ్, కుమారస్వామి, సదయ్య కిలో ఇండియా కోచ్ ఇండియా కోకో ప్లేయర్ గెల్లు.మధుకర్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**మంథని మే 27 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూరిలో అక్రమంగా అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యంను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన బియ్యంను మంథని పట్టణంలో లయన్‌గడ్డ ఏరియాోని ఒక ఇంట్లో నుండి ట్రాలీ ద్వారా అక్రమంగా పిడిఎస్ బియ్యం ను తరలిస్తున్నారని సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్సై సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేయగా ట్రాలీ గుర్తించడం జరిగిందన్నారు. సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం సయ్యద్ అస్లాము కు చెందినదిగా గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా మంథని గంగాపూరి గ్రామ శివారులో ఓ గుడిసెలో పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచా రనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించగా బ్యాగ్‌లలో నింపి ఉన్న 20 క్వింటాళ్ల పిడియస్ రచర్ల రమేష్ చెందినవిగా గుర్తించి స్వాధీనము చేశారు. రెండు ప్రాంతాలలో పట్టుకొన్న 60 క్వింటాళ్ల పిడియస్ బియ్యం ట్రాలీని మంథని పోలీస్‌స్టేషన్‌కి తరలించడం జరిగింది.

## కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్) :** లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య వివరించారు.సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు గ్యానేష్ కుమార్, డాక్టర్ సుక్ భీర్ సింగ్ సందులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంచి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ఈవీఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివిప్యాట్ లెక్కింపు కు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే..

### వీణవంక ఎస్ఐ తోట తిరుపతి



**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్టు వీణవంక ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. సోమవారం చల్లూరు గ్రామానికి చెందిన పస్తం బాలాజీ తన ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా, పోలీసులు చల్లూరు బస్టాండ్ వద్ద పట్టుకొని పీఎస్‌కు ట్రాక్టర్, డ్రైవర్‌ను తరలించారు. పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీనివాసులు ఎలాంటి పర్మిషన్స్ లేకుండా ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా పెట్రోలింగ్‌లో పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు వెల్లడించారు.

# మల్యాలలో బీరన్న బోనమెత్తిన వొడితల ప్రణవ్

- సల్లంగా చూడు తండ్రి అంటూ వీరన్నకు మొక్కులు.
- ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికిన మల్యాల లక్ష్మాజి పల్లి గ్రామస్తులు



**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్)** సల్లంగా చూడు బీరన్న అంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ఇల్లందకుంట మండలంలోని మల్యాల, లక్ష్మాజపల్లి గ్రామాలలో నిర్వహించిన బీరన్న ఉత్సవాలలో భాగంగా వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బీరన్న కు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ బాబుకు స్థానికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులదేవతల పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని, గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండటంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని ఆయన అన్నారు. గ్రామదేవతలే గ్రామానికి శ్రీరామరక్ష అని గ్రామ దేవతలను పూజిస్తే గ్రామ ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉంటారని ఇది భక్తుల ప్రగాఢ విశ్వాసం అని ఆయన అన్నారు. గ్రామ దేవతల ఉత్సవాలు జరపడం మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## జమ్మికుంటలో తాటివనం దగ్ధం

### ఆందోళన చెందుతున్న గీత కార్మికులు



**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు కట్టపై ఉన్న తాటివనం దగ్ధం అయ్యింది. కట్ట కింద ఉన్న తుంగకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో ఈదురు గాలుల కారణంగా తాటివనానికి నిప్పు అంటుకోవడంతో 15 ఈత చెట్లు దగ్ధం అయ్యాయి. ఈ విషయాన్ని గీత కార్మికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో జమ్మికుంటలో వాహనం అందుబాటులో లేదంటూ అధికారులు దాటేస్తున్నారని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల శంకర్ గౌడ్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఫైరు సిబ్బంది స్పందించి వెంటనే మంటలను ఆర్పి వేసి, మిగతా తాటి వనాన్ని కాపాడాలని కోరుతున్నారు.కాగా విషయం తెలుసుకున్న ట్రాన్స్కో సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి తాటి వనానికి సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లను పరిశీలించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

## భూకబ్జా పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కౌన్సిలర్

**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో గల సర్వేనెంబర్ 368 లో సుమారు 33 గుంటల చెరువు శిఖం భూమిని గొడుగు సారయ్య అనే వ్యక్తి కబ్జా చేసినాడని కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్ బొంగోని వీరన్న ఒక ప్రకటనల్లో తెలిపారు. జమ్మికుంట వావిలాల రహదారికి ఆనుకొని ఉన్న 33 గుంటల భూమి కబ్జా చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారిందని ఆయన అన్నారు. బహిరంగ మార్కెట్లో ఈ భూమికి సుమారు 8 కోట్లు విలువ పలుకుతుందని దీనిని కాపాడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పలు



అనుమానాలకు తావిస్తుందని ఆయన తెలిపారు. ఇంత విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అక్కడ కబ్జా చేసిన వ్యక్తి భూమి చదును చేస్తున్నాడని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యమని ప్రభుత్వ భూమిని కాపాడాలని సంకల్పం తో కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఫోన్ టాపింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తాం..

- టాపింగ్‌కు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు
- ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, మే 27(నినాదం న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ప్రధాన నింది తుడైన మాజీ డిజిపి రాధాకిసాన్‌రావు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపిన వివరాల ప్రకారం నా ఫోన్ టాపింగ్ చేయడాన్ని తీవ్రం గా ఖండిస్తూన్నాను.దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసు కునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తాను. కెసిఆర్ కుటుంబ సభ్యులలో ఒకరైన హరీష్ రావు ఆదేశాల మేరకే ఫోన్ టాపింగ్ చేయడం జరిగిందని రాధా కిషన్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సంతోష్ రావు ఈ వ్యవహారంలో బాధ్యులైన ప్రతి ఒక్కరికి నోటీసులు అందజేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి విన్నవించడం జరుగుతుంది. వీరందరిపై విచారణ జరిపించి దోషులను ప్రజాక్షేత్రం నుండి వెలివేయాలని, గతంలో ఫోన్ టాపింగ్ వల్ల ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఉన్నాయని ఇప్పుడు కేవలం రాజకీయ రంగంలోనే కాక సినీ ప్రముఖులు కొంతమంది వ్యాపారవేత్తల ఫోన్లను కూడా టాపింగ్ చేసి ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పనిచేసిన వారందరినీ బ్లాక్ మెయిల్ చేయడం బెదిరింపులకు పాల్పడడం ద్వారా ఒక నిరంకుశ నియంతృత్వ పాలనను కొనసాగించిన కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ క్షమించరని ఇక త్వరలోనే ఆ పార్టీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు వేచి చూస్తున్నారని తెలియజేస్తున్నాను. ఈ వ్యవహారంలో భాగస్వాములైన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను, అధికారులను తక్షణమే వారి బాధ్యతల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు.

## కెల్విన్‌లో అరుదైన క్యాన్సర్ శస్త్ర చికిత్స

### క్యాన్సర్ ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషను విజయవంతం



**కరీంనగర్, మే 27(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లాకి చెందిన పేషెంట్ తొడ భాగం లో నరాలకు సంబంధించిన గడ్డతో బాధ పడుతుండగా కెల్విన్ హాస్పిటల్‌లో డా.అశోక్ రెడ్డి ప్లాస్టిక్ సర్జన్ ని కలవడం జరిగింది..స్కానింగ్ చేయగా ఆ గడ్డ తొడ భాగం నుండి నరాల ద్వారా తొంతి ఎముక నుండి కడుపు లోనికి చొచ్చుకు పోతున్నట్టు గుర్తించారు.ఇలాంటి కేసులు ప్రపంచ వ్యాప్తంగా పది కన్నా తక్కువగా నమోదు కావడం గమనర్హం. డా.దొంతుల ప్రశాంత్ క్యాన్సర్ సర్జన్ డా.అశోక్ రెడ్డి,ప్లాస్టిక్ సర్జన్, డా.త్రివిక్రమ్ మత్తు వైద్యులు కలిసి 7 గంటలు లో సర్జరీ పూర్తి చేశారు.డా.సురేష్ కుమార్ చింత క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో పేషెంట్ పూర్తిగా రికవరి అయి డిశ్చార్జ్ ఆయనట్టు కెల్విన్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు .తనకి ఇంత అరుదైన సర్జరీ తక్కువ ఖర్చులో మన కరీంనగర్ లో జరగడం పట్ల పేషెంట్ హర్షా భావం వ్యక్తం చేశారు.

## విత్తనాల కొనుగోలు జాగ్రత్త అవసరం : జిల్లా వ్యవసాయ అధికారి వాణి



**మల్యాల మే 27( నినాదం న్యూస్)** రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో కంపనీ లేబుల్ తో పాటు గడువు కాలపరిమితి, కొనుగోలు చేసిన విత్తనాల రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి సూచించారు. సోమవారం మల్యాల మండలంలోని మల్యాల, పోతారం గ్రామ రైతు వేదికల లో జరిగిన సమావేశానికి ఆమె హాజరయ్యారు.ఆమె మాట్లాడుతూ పంటకాలం పూర్తయ్యే వరకు రసీదును, విత్తనాల సంచులను భద్రపరుచుకోవాలని,పత్తి విత్తనాలను లైసెన్స్ పొందిన షాపులోనే కొనాలని బిజి -2 విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. బయట వ్యక్తులు కవర్లలో కానీ, గుడ్డ సంచులలో కానీ విత్తనాలు అమ్మితే వెంటనే సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, వ్యవసాయ విస్తరణ అధికారులు కారుణ్య కుమార్, ప్రశాంత్, మంజుల, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ యాదవ్



**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శిగా హుజరాబాద్ పట్టణానికి చెందిన గుండు ప్రశాంత్ యాదవ్‌ను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించిన ఎన్ఎస్‌యుఐ ఏఐసీసీ ఇంచార్జ్ కన్నయ్య కుమార్ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర ఇంచార్జ్ మహమ్మద్ ప్రసాద్ ప్రతీక్ సింగ్ జిల్లా ఇన్చార్జ్ నిరంజన్ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించడంతో విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తానని అంతేకాకుండా పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ ముందుకు కొనసాగుతానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణని సస్యశ్యామలం చేసిన మహానేత నెహ్రూ

### కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పురమళ్ళ శ్రీనివాస్,నగర అధ్యక్షులు నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మే 27(నినాదం న్యూస్):** నేడు మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమట ఒడ్డి నరేందర్ రెడ్డి హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. నెహ్రూ సేవలను కొనియాడుతూ నేతలు మాట్లాడుతూ దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రిగా రెండు పర్యాయాలు ఈ దేశానికి సేవ చేసిన నెహ్రూ ఆర్థిక పంచవర్ష ప్రణాళికలను రూపొందించి ఆర్థిక సంక్షోభం నుండి ఈ దేశాన్ని రక్షించిన నాయకులు, స్వాతంత్ర్యం అనంతరం గుండు సూది కూడా లేని ఈ దేశంలో భారీ పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రణాళికలు రూపొందించడమే గాక, తిండి గింజలు లేక జనం అల్లాడుతున్న ఆ కాలంలో తన ముందు చూపుతో దేశంలో భారీ సాగునీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించి హరిత విప్లవాన్ని సృష్టించి ఆకలి తీర్చిన మహనీయులు దేశ ప్రజల చేత కొనియాడినారు, వారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కాగా, నేడు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేతలుగా శ్రీమతి సోనియా గాంధీ గారు, రాహుల్ గాంధీ ఆ మహానేతల ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేడు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేశ అభివృద్ధి కోసం సమైక్యత కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ నాయక్, కొరివి అరుణ్ కుమార్, ఎలగందుల మల్లేశం, బొబ్బిలి విక్టర్, వంగల విద్యాసాగర్, కల్వల రామచందర్,గుం డాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్రపోచయ్య,రామిడి రాజిరెడ్డి, సలీముద్దీన్, కుంభాల రాజకుమార్, వన్నేమ్ రజిత, పర్వత మల్లేశం, దీకొండ శేఖర్, జొన్నల రమేష్, నెల్లి నరేష్,మాదాసు శ్రీనివాస్, మామిడి సత్యనారాయణ రెడ్డి, హాజీ, శ్రీరాముల రమేష్, శిల్ప కామ్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్‌ను విమర్శిస్తే సహించేది లేదు

- పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి ప్రణవ్
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్



**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్‌బాబుపై కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు సరైనవి కాదని ఇలాంటి అసందర్భ ఆరోపణలు చేస్తే సహించేది లేదని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ మండిపడ్డారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీవిషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి పార్టీ అధిష్టానం తీసుకున్న చర్యలను మేము స్వాగతిస్తున్నామని ఇకపై ఎవరైనా పార్టీపై పార్టీ ఇన్చార్జి పై అసంధర్భ వ్యాఖ్యలు చేస్తే ఎవరికైనా ఇలాంటి శిక్షలు ఉంటాయన్నారు.అవసరానికి పార్టీ మారే నాయకులు అధికారంలో ఏపార్టీ ఉంటే ఆపార్టీలోకి వలస వెళ్లే నాయకులు కూడా ఇలాంటి మాటలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులకు కోవర్టులుగా పనిచేస్తూ ఆపార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించింది. నియోజకవర్గంలో ఇటీవల జరిగిన రెండు ఎన్నికల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల నాయకత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి ఓటు వేసినప్పటికీ ఇదంతా తమ ద్వారానే జరిగిందని కేవలం తాము కష్టపడ డం వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వచ్చాయి తప్ప కాంగ్రెస్ పార్టీ కానీ పార్టీ అగ్ర నాయకుల ప్రభావం ఏమీ లేదని గత నాలుగైదు మాసాల కింద కాంగ్రెస్‌లో చేరిన పార్టీ సిద్ధాం తాలు తెలియని వ్యక్తులు నియోజకవర్గానికి సంబంధంలేని నాయకుల ప్రమేయంతో పత్రిక విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అయోమయం కలిగే విధంగా ప్రవర్తించడాన్ని, కార్యక్రమాలు చేపట్టడాన్ని, వ్యవహరించడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది.కాంగ్రెస్‌లో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహ రిస్తున్న వీరిపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చెన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు వారి ఆదేశానుసారం ఈవిధమైన చర్యలకు ఇకముందు ఎవరూ సాహసించకుండా చేపట్టే కార్యాచరణలో భాగంగాపైన తెలుపబడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని అంటూ తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును మేము ఖండిస్తున్నామని వారు తెలిపారు. సమావేశంలో ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగడి రాజీ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈడునూరి పైడి కుమార్, కర్ర తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, కుర్మిల తిరుపతయ్య, మ్యాక వీరయ్య, ఒద్దపల్లి కొమురయ్య, పత్తి సమ్మి రెడ్డి, చొక్కారావు, పర్లపల్లి ప్రసాద్, సత్యనారాయణ మోహన్ రెడ్డి, ఉయ్యాలా చంద్రమౌళి, నారాయణ, జున్నుతుల కోమల్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు

## కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా జడ్జీలు



**కరీంనగర్, మే 27(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని సోమ వారం తన చాంబర్లో ఉమ్మడి జిల్లాలోని పలువురు జడ్జిలు మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 9 మంది జడ్జిలు విధుల్లో భాగంగా శిక్షణ తీసుకుంటున్నారు. సోమవారం కలెక్టరేట్ కు వచ్చిన జడ్జిలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాము పరిశీలన కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను భద్రపరిచేందుకు గోదాంలో గదులను పర్యవేక్షిం చారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈవీఎంలను భద్రపరిచేందుకు అనుకూలంగా ఉన్న గదులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంల నోడల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, సూపరిండెంట్ శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫార్మ్స్ కుట్టుట వేగవంతం చేయండి

### మెప్మా పిడి స్వరూప రాణి



**జమ్మికుంట, మే 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు అందించే యూనిఫార్మ్స్ కుట్టు కేంద్రాలను సోమవారం మెప్మా పిడి స్వరూప రాణి, జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ అయాజ్, డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మల్లీశ్వరిలు పరిశీలించారు. అనంతరం పలు కేంద్రాలను పరిశీలించి, యూనిఫార్మ్స్ నాణ్యతగా ఉండేలా ప్రభుత్వం ఇచ్చిన సూచనలతో కుట్టాలని, యూనిఫార్మ్స్ కుట్టుట వేగవంతం చేయాలని వారిని ఆదేశించారు. పాఠశాలల ప్రారంభోత్సవానికి ముందే విద్యార్థులకు స్కూలు ఏకరూప దుస్తులు అందేలా పనులు చక చక చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు సతీష్, సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, కుట్టు మిషన్ నిర్వాహకురాలు అభేద భాను లతో పలువురు పాల్గొన్నారు.

## మల్యాలలో రమాబాయి అంబేద్కర్ వర్ధంతి



**మల్యాల, మే 27(నినాదం న్యూస్ )** మల్యాల మండల కేంద్రంలో సోమవారం రమాబాయి అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద జరిగిన రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మల్యాల ఎంపీపీ ఆగంతపు రవళి, అంబేద్కర్ సంఘం నాయకులు మ్యాక లక్ష్మణ్,ముప్పారపు రవీందర్, శనిగరపు,తిరుపతి, తాళ్ల హరినాథ్, కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలలో తనిఖీలు



**మల్యాల,మే 27( నినాదం న్యూస్):** మల్యాల మండలంలోని విత్తనాల దుకాణాలలో మల్యాల సీఐ నీలం రవి, మల్యాల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. దుకాణాలలో ఉన్న స్టాకు, విత్తనాలు, ఎరువులు అమ్మిన రికార్డులను పరిశీలించారు. ప్రతి కొనుగోలు దారుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని దుకాణ యజమానులకు సి ఐ చెప్పారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**మల్యాల, మే 27(నినాదం న్యూస్ )** మల్యాల మండలం గుడి పేట గ్రామ శివారులో సోమవారం ముత్యంపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు పేకాట ఆడుతూ పట్టబడ్డట్లు మల్యాల ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు. మల్యాల రాజు, మల్యాల గంగాధర్,మల్యాల వినయ్, పూడూరు నాంపల్లి సిద్దెంకి గణేష్, మారంపెల్లి సంజీవ్ తదితరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య....

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా మందమర్రి మూడవ జోన్ కు చెందిన మేకల రవి (47)అనే వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు మందమర్రి ఎఎస్ఐ మజీద్ తెలిపారు.కూలి పని చేసుకునే జీవించే అతను మద్యానికి డబ్బులు ఇవ్వాలని తరచు భార్యని వేధిస్తుండేవాడని తెలిపారు.ఆదివారం రాత్రి మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని భార్యతో గొడవ పడగా ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు.ఈ మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అవని

## జుట్టు సమస్యలతో విసుగెత్తిపోతున్నారా..?

- ఈ గింజలు నానబెట్టిన నీళ్ళు తాగితే చాలు..
- కేశ సౌందర్యం మీ సొంతం!!



మండుతున్న ఎండల నుండి ఉపశమనం పొందాలనుకునే మనందరికీ సబ్జా నీరు చక్కటి పరిష్కారం.. ఈ సబ్జా గింజలను నీటిలో నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.రోజూ ఉదయాన్నే సబ్జా గింజలు నానబెట్టిన నీటిని తాగడం అలవాటు చేసుకుంటే జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.. నల్లని జుట్టును పొందవచ్చు. వికారంగా, వాంతి వచ్చే విధంగా ఉంటే సబ్జా గింజల పానీయం తాగడం ఉత్తమం. గొంతు మంట, దగ్గు, ఆస్తమా, తలనొప్పి, జ్వరం వంటి ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి.ఈ మధ్యకాలంలో అందరినీ వేధిస్తున్న సమస్య జుట్టు రాలడం.. ఈ సమస్య ఉన్నవారు రోజూ ఉదయాన్నే సబ్జా వాటర్ తాగడం అలవాటు చేసుకుంటే ఖచ్చితంగా జుట్టును రూట్ నుంచి దృఢపరుస్తుంది. ఈ నివారణకు ఈరోజు ఒక చెంచా సబ్జా గింజలను ఒక గ్లాసు నీటిలో వేసి కనీసం 30 నిమిషాలు నాననివ్వండి, ఆపై ఆ నీటిలో ఒక చెంచా నెయ్యి మరియు సగం నిమ్మరసం వేసి తాగాలి.ఈ తరహా డ్రింక్ ను రెగ్యులర్ గా తాగడం వల్ల జుట్టు సమస్యలే కాకుండా గుండెల్లో మంట, అజీర్ణం వంటి ఆరోగ్య సమస్యలను కూడా తగ్గించుకోవచ్చు. పోషక విలువలున్న సబ్జా గింజలు కాస్త గట్టిగానే ఉంటాయి..కానీ ఈ గింజల్లో పీచు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి..ప్రత్యేకంగా ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి.ఈ సబ్జా గింజల పానీయం కేవలం చలవ చేయడం మాత్రమే కాదు మన ఒంటికి ఎంతో మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంది. అధిక బరువు, మలబద్ధకం, మధుమేహం, డీహైడ్రేషన్, శ్వాసకోస వ్యాధులు ఇలా చాలా వాటికి సబ్జా గింజలు మంచి మందుగా పనిచేస్తాయి. సబ్జా గింజల్లో శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు, పీచు పదార్థం సమృద్ధిగా ఉంటాయి. సబ్జా గింజల పానీయం తాగితే మహిళలకు ఫోలేట్, నియాసిన్, విటమిన్ ఇ వంటి పోషకాలు లభిస్తాయి. ఇవి వారికి ఎంతగానో అవసరం.సబ్జా గింజలు చర్మానికే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ 'కె', బీటా కెరోటిన్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి వెంట్రుకలు, కుదుళ్లు దృఢంగా మారేలా చేస్తాయి. సబ్జా గింజలను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు రాలే సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చంటున్నారు నిపుణులు.



# జీవితాన్ని మార్చే ఆకు..!



### కాలేయం, కిడ్నీలు, గుండెను 70 ఏళ్లపాటు ఫిట్‌గా ఉంచే సంజీవిని..!!

బొప్పాయి రుచికరమైన, పోషకమైన పండు. మనకు ఆరోగ్య నిధి. దీని వినియోగం మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది.బొప్పాయిలో ఉండే పీచు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా, బొప్పాయి తీసుకోవడం వల్ల మన శరీరానికి శక్తిని అందించి, వివిధ వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. బొప్పాయి రసంలో ఉండే పాపైన్ అనే ఎంజైమ్, కడుపు సమస్యలను నయం చేస్తుంది. సాధారణంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా బొప్పాయి గుండె, పేగు సమస్యలను కూడా దూరం చేస్తుంది. బొప్పాయి మన శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు, వ్యాధుల నుండి మనలను రక్షించడంలో కూడా సహాయపడుతుంది. కానీ, మీరు ఎప్పుడైనా బొప్పాయి ఆకుల గురించి ఆలోచించారా.? ఇది ఉపయోగకరమైన, ఆశ్చర్యకరమైన ప్రయోజనాలను అందిస్తుంది. బొప్పాయి ఆకు రసం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..

బొప్పాయి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాలు

1. డెంగ్యూ:-

డెంగ్యూ వంటి వ్యాధుల చికిత్సలో బొప్పాయి ఆకుల రసం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది సర్వరోగ నివారిణిలా పనిచేస్తుంది. రక్తంలో ప్లేట్‌లెట్స్, మొత్తాన్ని పెంచుతుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్త ప్రసరణను వేగంగా మెరుగుపరుస్తుంది.బొప్పాయి ఆకుల్లో ఉండే యాంటీ ట్యూమర్ గుణాలు క్యాన్సర్ నివారణలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ లక్షణాలు కణితి పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. తద్వారా క్యాన్సర్ పెరుగుదలను నియంత్రిస్తాయి. బొప్పాయి ఆకు రసం గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్, ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది.బొప్పాయి ఆకుల రసం కూడా మలబద్ధకం నుండి ఉపశమనానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే దీనిని భేదిమందు అని కూడా అంటారు. భేదిమందు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.బొప్పాయి ఆకు రసం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కాలేయం, మూత్రపిండాలు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనితో పాటు, ఇది మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.

పండిన బొప్పాయి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

పీరియడ్స్ సమయంలో స్త్రీలు బొప్పాయి తీసుకోవడం చాలా ముఖ్యం. బొప్పాయిలో ఉండే గుణాలు రుతుచక్రాన్ని సమానంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అదనంగా, ఇది ఋతుస్రావం సమయంలో కడుపు నొప్పిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

కంటి చూపు: పండిన బొప్పాయిలో మంచి మొత్తంలో విటమిన్ ఎ, సి ఉన్నాయి. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ విటమిన్లు తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అంతే కాకుండా వయసు పెరిగే కొద్దీ వచ్చే వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. అందువల్ల, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బొప్పాయిని క్రమం తప్పకుండా తీసుకోవడం చాలా ముఖ్యం.

స్థూలకాయం:- బొప్పాయి తీసుకోవడం వల్ల స్థూలకాయాన్ని తగ్గించుకోవచ్చు. పండిన బొప్పాయిలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయిని కేవలం 10 రోజుల పాటు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలోని వ్యత్యాసాన్ని మీరు గమనిస్తారు.

గుండె జబ్బులు: బొప్పాయిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఎ, సి మరియు ఇ ఉంటాయి. ఈ ఆక్సిడెంట్ శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చేస్తుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. ఇది కాకుండా, రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించే ఫైబర్ ఇందులో ఉంటుంది.

## ప్రాణాలు తీస్తున్న డేంజర్ సాల్ట్..

**-మహిళల కంటే పురుషులే ఎక్కువ మంది చనిపోతున్నారట**



ఉప్పు చేసే మేలు కంటే.. కీడే ఎక్కువ.. అందుకే.. ఉప్పు ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతోందని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది.. వాస్తవానికి డబ్ల్యూహెచ్ఓ తరచుగా ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని సిఫార్సులను జారీ చేస్తుంది.ఏ వ్యాధి నుంచి జాగ్రత్తగా ఉండాలి? ఏ వ్యాధి తీవ్రమైనది.. ఏది కాదు అనే సమాచారాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ తరచూ అందిస్తుంది.. ఇది కాకుండా, పౌరులు ఎలాంటి ఆహారాలు తినాలి.. ఏమి తినకూడదు అనే సమాచారాన్ని కూడా తరచుగా అందిస్తుంది. ఈ సమయంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉప్పు గురించి ముఖ్యమైన సమాచారాన్ని పంచుకుంది. ముఖ్యంగా ఉప్పు ఎక్కువగా తినే వారికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీని ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ ఉప్పు తినే వ్యక్తులకు ఏమి జరిగింది? ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎందుకు ఈ సమాచారాన్ని వెల్లడించింది.. ఉప్పు ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తుంది.. అనే వివరాలను ఇప్పుడు తెలుసుకోండి. .ప్రపంచ వ్యాప్తంగా గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నందున ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ హెచ్చరిక చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఐరోపాలో ప్రతిరోజూ కనీసం 10,000 మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. అంటే ఏటా 40 లక్షల మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారన్నమాట.. అంటే యూరప్‌లోని మొత్తం మరణాలలో 40 శాతం గుండె జబ్బుల కారణంగానే సంభవిస్తున్నాయి.

**9 లక్షల మరణాలను నివారించవచ్చు..**

ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ మరణాలు సంభవిస్తున్నాయి.. ఉప్పు తీసుకోవడం తగ్గించడం ద్వారా ఈ సంఖ్యను తగ్గించవచ్చు. రోజూ తీసుకునే ఉప్పులో కనీసం 25 శాతం తగ్గించాలి. అలా జరిగితే 2030 నాటికి 9 లక్షల మరణాలను అరికట్టవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ యూరోపియన్ డైరెక్టర్ హన్స్ క్లూగే తెలిపారు.

**ఒక టీస్పూన్ ఉప్పు సరిపోతుంది**

ఐరోపాలో 30 నుంచి 79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఉప్పు.. ఐరోపాలో, 53 దేశాలలో 51 దేశాలు రోజువారీ ఉప్పును 5 గ్రాముల కంటే ఎక్కువగా తీసుకుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 5 గ్రాముల ఉప్పు లేదా అంతకంటే తక్కువ తినాలని సిఫార్సు చేస్తోంది. అంటే, ఒక టీస్పూన్ లేదా అంతకంటే తక్కువ ఉప్పు తీసుకోవడం మంచిది. కానీ ఐరోపాలో దీనిని విస్మరించి ఎక్కువగా వినియోగిస్తున్నారు.. యూరోపియన్లు ప్రాసెస్ చేసిన ఆహారాలు, స్నాక్స్ తినడానికి ఇష్టపడతారు. వీటిలో అత్యధిక మొత్తంలో ఉప్పు ఉంటుంది. అందుకని ఈ ఆహారాలు తినడం మానుకోవాలని సూచించింది.

**చనిపోయినవారిలో మగవారే ఎక్కువ**

ఉప్పు ఎక్కువగా తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె జబ్బులకు దారి తీస్తుంది. క్రమంగా గుండెపోటు రావచ్చని ఆరోగ్య సంస్థ చెబుతోంది. ప్రపంచంలోనే అత్యధిక రక్తపోటు రోగులు యూరప్‌లో ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. గుండె జబ్బుల వల్ల మహిళల కంటే పురుషులే ఎక్కువగా మరణిస్తున్నారు. ఈ నిష్పత్తి 2.5 గా ఉన్నట్లు పేర్కొంది.

## మీ పెట్టుబడికి గ్యారంటీ రాబడి.. ప్రతినెలా స్థిరమైన ఆదాయం..



జీవితంలో ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం చ్చాలా అవసరం. ప్రతి నెలా చిన్నగా చేసిన పొదుపు కొంత కాలానికి పెద్ద మొత్తంగా మారి మీకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది.ప్రభుత్వ, ప్రైవేటు సెక్టారులో ఇలాంటి పొదుపు పథకాలు చాలా ఉన్నాయి. అయితే నమ్మకమైన, రిస్క్ లేని పథకాలను ఎంచుకుని పెట్టుబడి పెట్టాలి. దేశంలో ప్రజలు పోస్టాఫీసు పథకాలను ఎక్కువగా నమ్ముతారు. వీటిలో డబ్బులు పెట్టడానికి ఇష్ట పడతారు.

**మంచి ఆదాయం..**

ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందాలనుకునే వారికి పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకం (పీవోఎమ్ఐఎస్) చాలా ఉపయోగంగా ఉంటుంది. ప్రభుత్వ పథకం కావడంతో ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు దీని ప్రత్యేకత. ఈ పథకం ద్వారా మీ పొదుపును నెలవారీ ఆదాయ వనరుగా మార్చుకోవచ్చు. స్థిరమైన వడ్డీరేటుతో పాటు నెలవారీ ఆదాయాన్ని అందిస్తుంది.

**పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్..**

ఈ పథకాన్ని కనీసం రూ.వెయ్యితో ప్రారంభించవచ్చు. ఒక ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షలు, జాయింట్ ఖాతాలో అయితే రూ.15 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. ఐదేళ్లలో ఖాతా మెచ్యూర్ అవుతుంది.నిబంధనలను అనుసరించి ఒక వ్యక్తి ఈ పథకంలో ఒకటి లేదా ఇంకా ఎక్కువ ఖాతాలను నిర్వహించవచ్చు.ఖాతాను తెరిచిన ఏడాది తర్వాత నుంచి మూడేళ్ల లోపు మూసివేయాలనుకుంటే డిపాజిట్ లో రెండు శాతం మినహాయిస్తారు. మూడేళ్ల తర్వాత మూసివేస్తే ఒక శాతం తగ్గిస్తారు.పోస్టాఫీసు నెలవారీ ఆదాయ పథకానికి 7.4 శాతం వడ్డీ అందిస్తున్నారు.

**వివరాలు ఇవే..**

ఇండియా పోస్ట్ అధికారిక వెబ్ పోర్టల్‌లో తెలిపిన వివరాల ప్రకారం ఈ కింది తెలిపిన విధంగా ఖాతాలను ప్రారంభించవచ్చు.మేజర్లందరూ తెరవొచ్చు.ముగ్గురు పెద్దల వరకూ జాయింట్ ఖాతా తెరిచే అవకాశం ఉంది.మైనర్లు, మతిస్థిమితం సరిగ్గా లేనివారి తరఫున వారి సంరక్షకులు ఖాతా నిర్వహించవచ్చు.పదేళ్ల వయసు దాటిన మైనర్లకూ ఖాతా తెరిచే అవకాశం ఉంది.

**డిపాజిట్లు..**


కనీసం వెయ్యి రూపాయలతో ఖాతాను ప్రారంభించవచ్చు. వ్యక్తిగతం ఖాతాలో రూ.9 లక్షలు, జాయింట్ ఖాతాలో రూ.15 లక్షల వరకూ జమ చేయవచ్చు.ఉమ్మడి ఖాతాలో అందరికీ పెట్టుబడిలో సమాన వాటా ఉంటుంది.ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ఖాతాలను నిర్వహించవచ్చు. అయితే వాటిలో డిపాజిట్ రూ.9 లక్షలకు మించకూడదు.మైనర్ తరఫున సంరక్షకుడు తెరిచిన ఖాతాల పరిమితి వేరుగా ఉంటుంది.

**వడ్డీరేటు..**

ఖాతా తెరిచి నెల పూర్తయిన నుంచి మెచ్యూరిటీ వరకు వడ్డీ చెల్లిస్తారు.

# అంబానీ మరో సంచలన నిర్ణయం

- వార్షిక ప్లాన్ రూ.299
- నెట్‌ఫ్లిక్స్, అమెజాన్‌లకు పెద్ద దెబ్బ



నెట్‌ఫ్లిక్స్-అమెజాన్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు ముఖేష్ అంబానీ సరికొత్త ప్లాన్ వేశారు. వాస్తవానికి, రిలయన్స్ ఇండస్ట్రీస్ యజమాని ముఖేష్ అంబానీ మరోసారి పెద్ద వ్యాపారంలోకి దిగేందుకు ప్రయత్నిస్తూ నెట్‌ఫ్లిక్స్-అమెజాన్ వంటి పెద్ద ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు ఎదురుదెబ్బ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు.రిలయన్స్ జియో తన వినియోగదారులకు భారీ బహుమతిని అందించింది. కంపెనీ ప్రీమియం యాన్యువల్ పేరుతో కొత్త యాడ్-ఫ్రీ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ ప్లాన్ వార్షిక ధర రూ. 299. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ వార్షిక ప్లాన్‌లు వేలకు వేలు ఖర్చవుతుండగా, ముఖేష్ అంబానీ కేవలం రూ. 299కి ప్లాట్‌ఫారమ్ వార్షిక ప్లాన్‌ను ప్రారంభించడం ద్వారా ఈ కంపెనీలకు పెద్ద దెబ్బే అని చెప్పాలి.

**మీరు రూ.299తో 12 నెలల పాటు ఆనందించవచ్చు:**

మీడియా నివేదికల ప్రకారం, రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఎటువంటి ప్రకటనలు లేకుండా కొత్త ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ప్రీమియం కంటెంట్ కోసం ఇది అత్యంత సరసమైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లలో ఒకటిగా పరిగణిస్తారు. కొత్త యాడ్-రహిత ప్రీమియం ప్లాన్ ధర 12 నెలల కాలానికి రూ.299. ప్రకటన రహిత కంటెంట్‌ను ఆస్వాదించాలనుకునే వినియోగదారులకు ఇది అనుకూలంగా ఉంటుంది.

**జియో ప్రీమియం వార్షిక ప్రణాళిక**

కొత్త ప్రీమియం వార్షిక ప్లాన్‌తో మీరు ఒక JioCinema అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా దీనికి సబ్‌స్క్రయిబ్ చేసుకోవచ్చు. అయితే ఇది ఒక స్క్రీన్ లేదా అంతకంటే ఎక్కువ యాక్సెస్‌ను అందిస్తుందా అనేది జియో స్పష్టం చేయలేదు.

**నెలవారీ ప్లాన్ కంటే వార్షిక ప్లాన్ చాలా చౌకగా..**

అందించే వార్షిక ప్లాన్ నెలవారీ ప్లాన్ కంటే మెరుగైనది. ప్రమోషనల్ ఆఫర్‌ల కారణంగా నెలవారీ సింగిల్ స్క్రీన్ ప్లాన్ ధర నెలకు రూ.29. అయితే, వార్షిక లెక్కింపు చేసినప్పుడు ఇది మొత్తం రూ. 348కి వస్తుంది. ఇది కొత్త రూ.299 ప్లాన్ కంటే రూ.49 ఎక్కువ. నెలకు సాధారణ ధర రూ.59 కంటే కొత్త ప్లాన్ చాలా సరసమైనది.

**నెట్‌ఫ్లిక్స్-అమెజాన్ పరిస్థితి**

నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ గురించి మాట్లాడితే, వారి సబ్‌స్క్రిప్షన్ పొందడానికి మీరు కనీసం రూ.99 నుండి రూ.149 వరకు చెల్లించాలి. దీని తర్వాత, ఫీచర్లు, వీడియో నాణ్యత ప్రకారం ప్లాన్ ధర పెరుగుతూనే ఉంటుంది.

# బ్యాంకు ఎఫ్‌డీ కంటే ఎక్కువ సంపాదించే పథకాలు ఇవే..!



ప్రభుత్వం ప్రతి మూడు నెలలకోసారి పోస్టాఫీసు స్మాల్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లను మారుస్తుంది. ఏప్రిల్-జూన్ 2024 త్రైమాసికానికి ఈ చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు లేదు.విశేషమేమిటంటే చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు లేనప్పటికీ, ప్రభుత్వ బ్యాంకుల ఎఫ్‌డిలతో పోలిస్తే అవి మెరుగైన రాబడిని ఇస్తున్నాయి. పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు పథకం పెట్టుబడిదారులకు 8.2 శాతం వరకు రాబడిని ఇస్తుంది. ఇది కాకుండా, ఈ ప్రభుత్వ పథకాలు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 కింద పన్ను ప్రయోజనాలను కూడా అందిస్తాయి. ఈ రోజు మనం బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ రాబడిని ఇచ్చే పోస్టాఫీసు 5 చిన్న పొదుపు పథకాల గురించి తెలుసుకుందాం. సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్: సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్ అనేది భారత ప్రభుత్వానికి చెందిన పథకం.భారతదేశంలో నివసిస్తున్న సీనియర్ సిటిజన్లు ఈ పథకంలో తమ ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో ఏకమొత్తంలో పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే, పెట్టుబడిదారులు వ్యక్తిగత, ఉమ్మడి ఖాతాలను తెరవవచ్చు. ఈ పథకంలో పన్ను ప్రయోజనం మాత్రమే కాకుండా సాధారణ ఆదాయం కూడా అందుబాటులో ఉంటుంది.ఈ పథకం వార్షిక రాబడి 8.2 శాతం ఇస్తోంది. ఇండియా పోస్ట్ వెబ్‌సైట్ ప్రకారం.. ఖాతాలో కనీసం రూ.1,000 పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ట పరిమితి రూ.30 లక్షలు.కిసాన్ వికాస్ పత్ర: కిసాన్ వికాస్ పత్ర అనేది భారత ప్రభుత్వం జారీ చేసిన పొదుపు ధృవీకరణ పత్రం. ఈ పథకం స్థిర వడ్డీ రేటు, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో పన్ను ప్రయోజనం లేదు. కిసాన్ వికాస్ పత్రలో పెట్టుబడిదారులు సంవత్సరానికి 7.5 శాతం చక్రవడ్డీని పొందుతారు. పెట్టుబడి మొత్తం 115 నెలలు లేదా 9 సంవత్సరాల 7 నెలల్లో రెట్టింపు అవుతుంది.ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1000, గరిష్ట పెట్టుబడిపై పరిమితి లేదు.నెలవారీ ఆదాయ పథకం: పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పెట్టుబడిదారులకు స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి అవకాశాన్ని ఇస్తుంది. ఇందులో కనీసం రూ.1,500, గరిష్టంగా రూ.9 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఉమ్మడి ఖాతాను తెరిస్తే, దాని గరిష్ట పరిమితి రూ.15 లక్షలు. ఈ పథకంలో పెట్టుబడిదారుడికి 80%జ% కింద పన్ను మినహాయింపు లభించదు. ఈ పథకంలో పెట్టుబడిదారులు ప్రతి నెలా ఇచ్చే 7.4 శాతం వార్షిక రాబడిని పొందుతారు.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్: నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కూడా పెట్టుబడిదారుల డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. దీనితో పాటు, పెట్టుబడిదారుడు హామీతో కూడిన రాబడిని కూడా పొందుతారు.ఈ పథకంలో పెట్టుబడిదారులు 7.7 శాతం సమ్మేళనం వడ్డీని పొందుతారు. అయితే మెచ్యూరిటీ తర్వాత వడ్డీ మొత్తం అందుతుంది. వ్యక్తిగత ఖాతాతో పాటు, ముగ్గురు వ్యక్తులు ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు. ఒక సంరక్షకుడు మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి తరపున ఖాతాను నిర్వహించవచ్చు.పథకం కింద కనిష్టంగా రూ. 1,000, గరిష్ట పెట్టుబడిపై పరిమితి లేదు. పథకం కింద ఎన్ని ఖాతాలనైనా తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం వలన 80%జ% కింద పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది.మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్: మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనేది భారతీయ మహిళల్లో పొదుపు సంస్కృతిని పెంపొందించడానికి ఉద్దేశించిన ప్రభుత్వ పథఖం. అయితే ఈ పథకంలో పన్ను ప్రయోజనం లేదు. ఈ పథకంలో వచ్చే వడ్డీపై పన్ను విధించబడుతుంది. ఇందులో వ్యక్తి ఆదాయ స్లాబ్ ఆధారంగా పన్ను మినహాయించబడుతుంది. ఈ పథకంపై పెట్టుబడిదారుడికి 7.5 శాతం వడ్డీ లభిస్తుంది.

## మార్కెట్

## ఓలా నుంచి క్రేజీ అప్ డేట్..

**-త్వరలో రిమూవబుల్ బ్యాటరీలతో ఈవీలు**

**-హీరో విడాకు గట్టి పోటీ తప్పదిక**



ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ తన ఖాతాదారులకు శుభవార్త తెలిపింది. ఈవీ సెక్టార్ పరిధిలో తన మార్కెట్ ను మరింత విస్తరించనుంది. ఇందులో భాగంగా రిమూవబుల్ బ్యాటరీ (తొలగించగల బ్యాటరీ) పేటెంట్ ను పొందింది.త్వరలో ఓలా నుంచి రిమూవబుల్ బ్యాటరీ కలిగిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు రానున్నట్టు సమాచారం. అయితే దీనిని త్రీ వీలర్లకు కూడా పరిచయం చేస్తారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

**రిమూవబుల్ బ్యాటరీ పేటెంట్..**

దేశంలో అనేక కంపెనీలు ఎలక్ట్రిక్ స్కూటర్లను తయారు చేసి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నారు. ఫీచర్ల పరంగా ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నప్పటికీ రిమూవబుల్ బ్యాటరీ ఆప్షన్ చాలా తక్కువగా ఉంది. హీరో కంపెనీ బ్రాండ్ అయిన విడా వీ1 స్కూటర్ లో మాత్రమే రిమూవబుల్ బ్యాటరీ ఉంది. ప్రముఖ బ్రాండ్లు గా భావించే ఏథర్, టీవీఎస్, బజాజ్, ఓలా తదితర బ్రాండ్ల స్కూటర్లు ఇప్పటి వరకూ ఈ ఆప్షన్ పై ఆసక్తి చూపలేదు. కొత్తగా ఓలా కంపెనీ రిమూవబుల్ బ్యాటరీ పేటెంట్ పొందడంతో దాని నుంచి ఈ ఆప్షన్ లో కొత్త స్కూటర్లు విడుదల కానున్నాయని భావిస్తున్నారు.

**గతంలోనే..**

ఓలా కంపెనీకి రిమూవబుల్ బ్యాటరీ టెక్నాలజీ కొత్త కాదు. గతంలో డచ్ స్టార్టప్ ఎటర్గో (యాప్ స్కూటర్)ను కొనుగోలు చేసినప్పుడు దానిలో ఉండేది. ఆ స్కూటర్ రిమూవబుల్ బ్యాటరీ సెటప్ తో వచ్చేది. అయితే భారతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా డిజైన్ ను మార్పు చేసినప్పుడు ఓలా దానిని తొలగించింది. తన ఎస్ 1 స్కూటర్ కు పర్మినెంట్ బ్యాటరీ ని డిజైన్ చేసింది. అయితే కాల క్రమేణా వచ్చిన మార్పులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా రిమూవబుల్ బ్యాటరీ టెక్నాలజీని మళ్లీ పరిచయం చేయనుంది.

**ఎంతో ఉపయోగం..**

రిమూవబుల్ బ్యాటరీలను ఏ రకమైన వాహనాలను వినియోగిస్తుందో ఓలా నుంచి కచ్చితమైన సమాచారం లేదు. కానీ తేలికగా ఉండే ద్విచక్ర, త్రిచక్ర వాహనాలలో వాడే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. రిమూవబుల్ బ్యాటరీ లు పట్టణ ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటాయి. పట్టణాలలో అపార్ట్ మెంట్ల లోనే ప్రజలు జీవిస్తారు. వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి కింద పార్కింగ్ ప్లేస్ ఉంటుంది. అలాంటప్పుడు వారికి బండిని చార్జింగ్ చేసుకోవడం కుదరదు. రిమూవబుల్ బ్యాటరీలను బండి నుంచి బయటకు తీసి, తమ ఫ్లాట్ లోకి తీసుకువెళ్లి చార్జింగ్ చేసుకోవచ్చు. అనంతర వాటిని బండిలో సులభంగా అమర్చుకునే వీలుంటుంది.ఓలా కంపెనీ తన ఎలక్ట్రిక్ బైక్‌లు, కార్లు, రిక్షాల ఉత్పత్తిని విస్తరించ డానికి ప్రణాళికలు రూపొందించింది. అయితే వేటిలో కొత్త టెక్నాలజీ వాడుతుందో సమాచారంలేదు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్: ఏసీపి మడత రమేష్

**మంథని, మే 27 (నినాదం న్యూస్):** నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హెచ్చరించారు. సోమవారం మంథని డివిజన్లోని ఎరువులు విత్తనాలమమ్మే వ్యాపారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును ఎరువుల వ్యాపారులు మోసం చేయకుండా చూడాలన్నారు. రైతులకు డీలర్లు వారధిగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. రైతులకు నష్టం చేయకుండా చూడాలని ఒకవేళ మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తానని ఆయన హెచ్చరించారు.



రైతులు దేశానికి వెన్నెముక అని ఆయన పేర్కొన్నారు. ఏడిఈ మురళి మాట్లాడుతూ విత్తనాలు ఎటువంటి కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. HD కాటన్ అనేది అమ్మ వద్దని ఎవరైనా అమ్మిన సమాచారం ఇవ్వాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పత్తి వద్ద బస్తాలు రసీదు ఇవ్వాలని ఆయన అన్నారు. డీలర్స్ స్టాక్ బోర్డ్ పెట్టాలని డీలర్లు ఇక్కడ లైసెన్స్ తీసుకొని వేరే ఊరిలో షాపులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పత్తి ప్యాకెట్స్ ఎవరైనా ఎక్కువ రేటు అమ్మినట్టు సమాచారం అందిస్తే వారి షాప్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముతారం మంథని ఏవోలు మంథని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు వెంకటకృష్ణ, సందీప్, రాణి వర్మ, పి.దివ్య, ఎరువుల వ్యాపారులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఏవో వంశీకృష్ణ



**సిర్పూర్, మే 27(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజక వర్గం దహేగాం మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ సోమవారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. దహేగాం మండలంలో ఎరువుల దుకాణం లైసెన్స్ రెన్యువల్ చేయడానికి శ్యామ్ రావు అనే ఎరువులు యజమాని నుండి రూ.38,000లు డిమాండ్ చేశారు. ఎరువుల దుకాణం యజమాని శ్యామ్ రావు వినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. సోమవారం శ్యామ్‌రావు రూ.38 వేలు వ్యవసాయ అధికారి వంశీకృష్ణకు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వ్యవసాయ అధికారి వంశీకృష్ణ గతంలో కూడా అవినీతి అరోపణలతో సస్పెండ్ అయి ఇటీవల గత కొన్ని రోజులుగా విధుల్లో చేరారు. నిందితుడు వంశీ కృష్ణపై కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపారు.

## వేమనపల్లిలో గుర్తు తెలియని మృతదేహం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్):** వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ గుర్తు తెలియని మృతదేహం లభించిందని నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్ తెలిపారు. మృతుడు సుమారు 65 సంవత్సరాలు ఉండవచ్చని, అతని వద్ద ఉన్న సంచిలో లుంగీ, బ్లాంకెట్, వాటర్ బాటిల్, లైటర్, చేతికి రాగి కడియం, ఎడమ చేతికి రాగి ఉంగరం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాగా మృతుడు దాదాపు 25రోజుల క్రితమే చనిపోయి ఉంటాడనే అనుమానం వ్యక్తం చేశారు. వివరాలు తెలిసినవారు పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలియజేయాలని ఎస్ఐ కోరారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామగిరి మే 27 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, ఏఐసీసీ కార్య దర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారంపేట గ్రామానికి చెందిన మజీద్ పూజారి ఎండి రహెన బేగం అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా వారికుటుంబానికి ఆర్థికసాయంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులు 3500 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా ఉపాధ్యక్షురాలు అరెల్లి విజయ సాయిలు గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఏలువాక కొమురయ్య, మండల ఓబిసి వైస్ ప్రెసిడెంట్ చెవుల కోటేశ్వర్, గ్రామ యూత్ అధ్యక్షులు మెండే ఓదెలు, యూత్ ఉపాధ్యక్షులు ఎలువాక రాజేందర్, మైదం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన చిన్న బొంకూర్ రోడ్డు...

**రోడ్డును విస్తరించాలని వినతి పత్రం అందజేత..: కాంగ్రెస్ శ్రేణులు దుగ్యాల సంతోష్ రావు,రౌతు సూరి**



**సుల్తానాబాద్, మే 28 (నినాదం న్యూస్):** పురాతన సుల్తానాబాద్, చిన్న బొంకూర్ రోడ్డు ఆక్రమణకు గురైంది అని, రోడ్డును విస్తరించాలని తాహ సిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ క మిషనర్ వేణుమాధవ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు లకు కాంగ్రెస్ శ్రేణులు దుగ్యాల సంతోష్ రావు, రౌతు సూరి వినతి ప త్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం తాహ సిల్దార్, మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ సు ల్తానాబాద్ మున్సి పల్ కేంద్రం నుండి చిన్న బొం కూర్ పురాతన రోడ్డు ఆక్రమణకు గురైందని అ న్నారు. అలాగే నక్ష ప్రకారం 33 ఫీట్లు ఉండ వల సిన రోడ్డు పక్క రైతులు ఆక్రమించి, రోడ్డును ఇ రుకుగా చేశారని వారు పేర్కొన్నారు. దినదిన అ భివృద్ధి చెందుతున్న సుల్తానాబాద్ మున్సిపాలి టీ ఇరుకురోడ్ల తో ఇబ్బంది పడుతున్నామని, చి న్న బొంకూర్ పాత రోడ్డు నక్ష ప్రకారం హద్దులు నిర్ణయించి రోడ్డు అభివృద్ధి చేయాలని వారు కోరారు.

## అక్రమంగా ఇండ్లు కూల్చిన ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**రామగిరి మే 27 నినాదం న్యూస్:** రామగిరి మండలంలోని నాగేపల్లి ప్రధాన చౌరస్తా వద్ద ముందస్తు సమాచారం లేకుండా పోలీసు బాలగాలతో అక్ర మంగా ఇండ్లను కూల్చిన ఘటనపై సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని అడ్డు పెట్టుకుని బీఆరెస్ నాయకున్ని అయిన నాపై రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా కనీసం మార్కింగ్ ఇవ్వ కుండా నోటీసుగానీ ముందస్తు సమా చారంగాని లేకుండా ఏకంగా ప్రోక్లైన్‌తో ఇండ్లను కూల్చి వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్కింగ్ ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామని చెప్పినా వినకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని, ప్రొటెక్షన్ కోరిన ఆర్ అండ్ బీ అధికారులు లేకుండా ఎలా కూలుస్తారని పోలీసులను అడిగినా తమను గేంటేసి ఇండ్లు కూల్చారని తెలిపారు. ఈ విషయంగా కలెక్టర్‌తోపాటు మానవ హక్కుల సంఘం, లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తా మని, హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట రత్నాపూర్ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, సెంటినరీకాలనీ బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్ ఉన్నారు.

## 2రోజుల్లో ప్రభుత్వం వడ్ల కొనుగోలు పూర్తిచేయాలి

**రైతుల గోస ప్రభుత్వానికి, అధికారులకు పట్టదా...?**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 27 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లాలో వడ్ల కొనుగోలులో వ్యాపారులు, కొనుగోలు దారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టు వ్యాపారులు కుమ్మక్కై రైతులను యదేచ్ఛగా దోచుకుంటున్నా సంబంధిత ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా సిపిఎం నాయకులు ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం ఏఓకు వారువినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు 40కిలోల బస్తాకు తాలు, తేమ అనే పేరుతో 2నుండి 5కిలోల కోతలు విధిస్తు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అంతేగాకుండా లారీ మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత అన్ లోడ్ కావాలంటే కోతలు ఒప్పుకోవాల్సిందేనని బెదిరిస్తున్నారని, ఐకెపి సెంటర్‌లో కొనుగోలు చేయకుండా పక్క గ్రామాల్లో తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఐకెపి సెంటర్ లో కొనుగోలు చేస్తున్న ట్లుగా రాస్తున్నారని తెలిపారు. లారీలు రావడానికి 3 నుండి 5వేల వరకు రైతుల వద్ద వసూలు చేస్తున్నారని, రైతులు పంట పండించేనాటి కన్నా అమ్ముకునేటప్పుడే అనేక రకాలుగా దోపిడీకి గురౌవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా వడ్ల కొనుగోలు సక్రమంగా లేకపోవడం వల్లనే కొంతమంది రైతులు అనివార్యంగా మధ్య దళారీ చేతుల్లో మోసపోతున్నారని అన్నారు. కొంతమంది రైతులు గత్యంతరం లేక తక్కువ రేటుకు కూడా అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలను సిపిఎం నాయకులు సందర్శించి రైతులతో మాట్లాడా రని, వడ్లు పండించిన రైతుల జీవితాలు ఆగమ్యగోచరంగా మారాయని అన్నారు. జిల్లాలో వడ్లు సెంటర్ లకు వచ్చి 20,30 రోజులు గడుస్తున్నా కొన్ని మండలాల్లో ఎక్కడి వడ్లు అక్కడనే ఉన్నాయని, వర్షం వస్తే రైతులు నిండా మునిగి పోతారని, కాంటా వేసిన బస్తాలు కూడ తరలించలేని దుస్తితి నెలకొంద న్నారు. రైతులు గోస పడుతుంటే జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. రైతులను కాపాడుకో వాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నాయని, రైతును కాపాడుకొవ లంటే స్వామినాథన్ సిఫార్సులు అమలుకు ఈ ప్రభుత్వాలు కృషి చేయాలని, రైతన్నను ఆదుకొని వారికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు, దూలం శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు ఉమారాణి, సిడం సమ్మక్క, బొండ్ల సరిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, అభినవ్, సత్యనారాయణ, నాయకులు సిడం సమ్మక్క, కుమార్, మధు, యామిని, రమాదేవి, బూధమ్మ, కరింభీ శంకరమ్మ, మడెతిరుపతి, కందుల రమేష్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్న టాస్క్ ఫోర్స్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది(నినాదం న్యూస్):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో ఆదివారం 3 క్వింటాళ్ళ 25 కిలోలు(రు. 8,12,500 విలువ గల) నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం సాయంత్రం చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ శివారు ప్రాంతంలో 3 క్వింటాళ్ళ 25 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగింది.

**టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం...**

చింతలమానేపల్లి మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన చాపిలె పురుషోత్తం, సిర్పూర్( టీ ) మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన బొల్లబోయిన అశోక్ అనే ఇద్దరు వ్యక్తులు అమాయక రైతులకు నకిలీ పత్తి విత్తనాలను అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారని, తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈరోజు చింతలమానేపల్లి డబ్బా గ్రామ శివారులో సోదాలు నిర్వహించి 3 క్వింటాళ్ళ 25 కిలోలు(రు. 8,12,500 విలువ గల) నకిలీ పత్తి విత్తనాలతో పాటు విత్తనాలను విక్రయిస్తున్న ఇద్దరిని పట్టుకోవడం జరిగిందన్నారు. విత్తనాలను స్వాధినపర్చుకుని ఇద్దరిని చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్లో అప్పగించి వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ టాస్క్ లో సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ వీ. మధు, పీ. రమేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## చిన్నారులకు సమ్మర్ గేమ్స్ ఫెస్టివల్




**బెల్లంపల్లి మే 27 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని 28వ వార్డు హనుమాన్ బస్తీలో ఏక దంత మిత్ర మండలి నిర్వాహకులు బొంతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతీరోజు సమ్మర్ గేమ్స్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి ఉపాధ్యాయులు నగిశెట్టి నరేష్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఎలా అనే అంశాలపై పలు రకాల మెలుకువలను చిన్నారులకు వివరించారు. అదేవిధంగా అనారోగ్యం బారిన పడకుండా ఉండటానికి కొన్ని చిట్కాలు కూడా తెలియజేశారు. మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలం అనే విషయాన్ని చిన్నారులకు అర్థమయ్యేలా క్లుప్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని కొందరు చిన్నపిల్లలు వారు నేర్చుకున్న కర్రసాము కళా ప్రదర్శన అందరిని అలరించింది. వేసవికాలం సెలవుల్లో ఇంటి వద్ద ఉండే చిన్నారులు టీవీలు, సెల్ ఫోన్ లాంటి వ్యసనాల బారిన పడకుండా ఉండడానికే ప్రతీరోజు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, స్థానిక బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జైనూరులో అర్ధరాత్రి ఆపరేషన్ చాబూత్ర



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది (నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి ఎలాంటి అవసరం లేకపోయినా అర్ధరాత్రుళ్లు రోడ్లపై తిరుగుతూ కొందరు నానా హంగామా చేస్తున్నారు. మద్యంమత్తులో రెచ్చిపోతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు, రాత్రుళ్లు బైక్‌లపై తిరుగుతూ వెకిలి చాష్టలకు పాల్పడుతుంటారు ఇలాంటి వారికి అడ్డుకట్ట వేయడానికి సురేష్ కుమార్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం డీఎస్పీ అసిఫాబాద్, సదయ్య ఆధ్వర్యంలో నిన్న అర్ధరాత్రి ఆపరేషన్ చెబుత్రను జైనూర్ పట్టణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్లపై బైక్‌లపై తిరుగుతూ అసాంఘిక చర్యలకు పాల్పడు తున్న యువతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సుమారు 30మంది యువకులను అదుపులోకి తీసుకొని సీఐ అంజయ్య వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ అంజయ్య మాట్లా డుతూ అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరూ కూడా అకారణంగా రోడ్లపైన తిరగవద్దని ప్రస్తుతము ఎలక్షన్ కోడ్ కూడా అమలులో ఉందని ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీలో తప్ప మిగతా సందర్భాల లో యువకులు రోడ్లు మీదకు వచ్చుకుంటూ రోమింగ్ చేయవద్దని అదేవిధంగా చాలామంది యువకులు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు ఇలాంటి వారందరినీ అడ్డుకట్ట వేయడానికి ఆపరేషన్ చెపుత్రా అనే కార్యక్రమాన్ని జైనూర్ పట్టణంలో నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో సిఐ అంజయ్య జైనూరు ఎస్సై సందీప్ కుమార్ సిర్పూర్ యు ఎస్ ఐ మాధవ్ పాల్గొన్నారు.

## గుట్కా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి







**మంథని మే 27 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఆవరణలో వాణిజ్య సముదాయాలపై మంథని పోలీసుల ఆకస్మిక తనిఖీలు చేశారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు అమ్మకాలు సాగించే దుకాణాలపై దాడులు చేసి నిషేధిత వస్తువులను పట్టుకున్నారు. రాచర్ల సత్యనారాయణ అనే వ్యాపారి వద్ద నుంచి భారీ ఎత్తున నిషేధిత గుట్కా , పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మంథని పోలీస్ స్టేషన్ కు గుట్కా వాహనాన్ని తరలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కా పొగాకు ఉత్పత్తులను నిషేధించిందని రామగుండం కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంథనిలో విస్తృత తనిఖీలు చేపట్టామని, రాచర్ల సత్యనారాయణ అనే వ్యక్తి వద్ద నిషేధిత ఉత్పత్తులు భారీగా లభ్యమయ్యాయని తెలిపారు. ఇతనిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా నిషేధిత వస్తువులను, గుట్కా పొగాకు ఉత్పత్తులను అమ్మినిచో కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నూతన క్రిమినల్ చట్టాలపై పోలీస్‌లకు శిక్షణ

## ఎస్పీ సురేష్ కుమార్





**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** దేశంలో నేర న్యాయ వ్యవస్థను మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగాబీ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం. 2023 ఈ 3చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. అందువలన అసిఫాబాద్ జిల్లాలోని ఉన్న పోలీసు సిబ్బందికి అందరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రహోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఐపిసీ), 1860బీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిర్పిసి), 1973బీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 లను రీప్లేస్ చేయనున్నాయి. ఈ 3కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీనకాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగింది. ఈ 3కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడంపైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ ,న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి. ఈ 3 కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఎస్పీ తెలియ జేశారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డా యన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా అందరికీ వివరించారు. తాజా సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడం ప్రభుత్వం చేసిన మంచి ప్రారంభమని ఎస్పీ అన్నారు. కొత్త చట్టాల వర్తింపు, నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసుశాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ శిక్షణా డిసిఆర్బి సిఐ రమేష్, ఎస్‌బి ఎస్సై రామకృష్ణ, ఏఎస్ఐ జమీల్ పాషలు తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొంది ఇక్కడశిక్షణ ఇవ్వనున్నారని క్రమశిక్షణతో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని చట్టాలపైన పూర్తిఅవగాహన తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమానికి జిల్లాలోని నలుగురు సీఐలు, ఆరుగురు ఎస్సైలు, 10మంది ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పదిమంది పోలీస్ కానిస్టేబుల్ కలిపి మొత్తం 40 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విడుదల వారీగా జిల్లాలోని మొత్తం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నకిలీ పత్తి విత్తనాల విక్రయ దారులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్



నినాదం ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె.సురేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం సాయంత్రం చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ శివారు ప్రాంతంలో 3 క్వింటాళ్ళ 25 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగింది. టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ మాట్లాడుతూ చింతలమానేపల్లి మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన చాపిలె పురుషోత్తం, మరియు సిర్పూర్ టీ మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన బొల్లబోయిన అశోక్ అనే ఇద్దరు వ్యక్తులు అమాయక రైతులకు నకిలీ పత్తి విత్తనాలను అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారని, అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈరోజు చింతలమానేపల్లి డబ్బా గ్రామ శివారులో సోదాలు నిర్వహించి 3 క్వింటాళ్ళ 25 కిలోలు(రు. 8,12,500 విలువ గల) నకిలీ పత్తి విత్తనాలతో పాటు విత్తనాలను విక్రయిస్తున్న ఇద్దరిని పట్టుకోవడం జరిగిందన్నారు. విత్తనాలను స్వాధినపర్చుకుని ఇద్దరిని చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్లో అప్పగించి విక్రయదారులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ టాస్క్ లో సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ వీ. మధు, పీ. రమేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# పబ్లిక్‌గా పైసలు పంపిణీ

- పైసల కోసం పట్టభద్రుల ఆరాటం, పోరాటం
- ఆఖరికి ఓటును అమ్ముకున్న ప్రభుత్వ ఉద్యోగులు
- పోలింగ్ కేంద్రాల వద్ద పంపిణీ కౌంటర్లు
- ఓటుకు నోటు తీసుకున్నాకే పెరిగిన పోలింగ్



**ఇల్లందు, మే27 (నినాదం న్యూస్):** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ.. ఎన్నికల అధికారులు తమను ఎవరు ఏం చేయలేరు అంటూ ధీమాగా ప్రధాన పార్టీల నాయకులు పట్టపగలు పబ్లిక్‌గా ఓటర్లకు పైసలు పంపిణీ చేయడం ఇందుకు నిదర్శనం. సోమవారం జరిగిన ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ మొత్తం దాదాపు పైసల పైనే ఆధారపడి సాగింది. ఎన్నికైన ఒకటి రెండు రోజులు ముందే ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే వారు. కానీ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఏకంగా పోలింగ్ కేంద్రాల వద్దనే పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేసి ఓటర్లకు తెచ్చుకున్న ఓటర్ స్లిప్స్ చూసి ముగ్గురు పర్యవేక్షణ అనంతరం నాలుగో వ్యక్తి వీరికి డబ్బులను అందజేసారు. ఇదంతా ఎక్కడో రహస్యంగా కాదు పోలింగ్ కేంద్రానికి ఆమడ దూరంలో ప్రధాన పార్టీల నాయకులు బహిరం గంగానే పంపిణీ చేశారు. అటు ఇటు ఎన్నికల అధికారులు,పోలీస్ శాఖ, రెవెన్యూ సిబ్బంది తిరుగుతున్నప్పటికీ వీరిలో ఏమాత్రం ఎన్నికల కోడ్ నిబంధన భయం అనేది లేకుండా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయటానికి చూసుకుంటే ఎన్నికల కమిషన్ అంటే వారికి ఏమాత్రం భయం లేనట్టుగానే ఉంది. పార్టీ నాయకుల తీరు ఇలా ఉంటే పట్ట బద్రులైన విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం వారిచ్చే రెండు, మూడు వందల రూపాయల కోసం గంటల తరబడి మండు టెండలో వేచి చూడడమే కాకుండా త్వరగా తీసుకోవాలనే ఆరాటం లో రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్లను సైతంలోకి పోరాటం చేసి మరి వారిచ్చే ఓటుకు రూ.200 నుండి రూ.500 రూపాయలను స్వీకరించడానికి చూసి సామాన్య ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. లక్షల్లో జీతం తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టబద్రులే ఎన్నికల్లో రెండు మూడు వందలకు తమ ఓటును అమ్ముకోవడం సిగ్గుచేటని చీదరించుకుంటూ పోయారు. ఇదిలా ఉండగా బహిరం గంగా డబ్బులు పంపిణీ జరుగుతున్న ఏ ఒక్క శాఖ అధికారి కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.



**నోట్ తీసుకున్నాకే పెరిగిన ఓటింగ్ శాతం...** ఉదయం ఎనిమిది గంటలకు ఓటింగ్ ప్రారంభమైనప్పటికీ మధ్యాహ్నం 12 వరకు మందకోడిగా సాగింది.దీనికి ప్రధాన కారణం ఓటరుకి చేరాల్సిన నోటు చేరకపోవడం ఇందుకు కారణం అంటున్నారు.ప్రధాన పార్టీలైన ఆ మూడు పార్టీల వద్దకు పట్టభద్రులైన నిరుద్యోగులు, ఉద్యోగస్తులు చెక్కర్లు కొడుతూ వారి వద్ద నుంచి ఓటుకు నోటు తీసుకున్నాకనే పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు.దీంతో మధ్యాహ్నం ఒంటి గంట అనంతరం ఒక్కసారిగా పోలింగ్ శాతం భారీగా పెరిగిపోయింది.

# పద్మశాలీల ఔదార్యం



**రామకృష్ణాపూర్, మే 27(నినాదం న్యూస్):** పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మశా లీలు ఔదార్యం చాటారు. టైలరింగ్ పీస్ వర్కర్ గా పని చేసే గుజ్జ సుధాకర్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కాగా.., కులస్తులు సంఘటితంగా తోచినంత విరాళాలను సేకరించారు. మూడు రోజుల్లో రామకృష్ణాపూర్ సంఘం ఆధ్వర్యంలో వాట్సప్ గ్రూపు ద్వారా సేకరిం చిన 28 వేల 626 రూపాయలను సోమవారం బాధితుని ఇంటికి వెళ్లి ఆయన భార్యకి నగదు రూపంలో అందించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షులు ఆడెపు కృష్ణ కుమార్ మాట్లాడుతూ బాధితుని ఆర్థిక పరిస్థితి, అనారోగ్య పరిస్థితి తెలిసిన వెంటనే రెండు మూడు రోజుల్లో కాస్త సహాయం చేయాలనిపించి ఈ కొంత మొత్తాన్ని సభ్యుల ద్వారా సేకరిం చామన్నారు. ఇంకా కులస్తులు గాని, పట్టణంలోని స్వచ్ఛంద సంఘాలు, సామాజిక వాదులు గానీ సుధాకర్ కు ఆర్థికంగా సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ స్టీరింగ్ కమిటీ బాధ్యులు బొద్దుల మల్లేష్, ఆడెపు లక్ష్మణ్, ఇప్పకాయల లింగయ్య, ఉపాధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య, అక్కిపెల్లి సమ్మన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ కుమార్, జాయింట్ సెక్రెటరీ వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ భూములు దొరికితే అక్కడ దోచుకున్నారు

- భూ దందాలో కోట్ల రూపాయలు తిన్నారు
- ఫోన్ టాపింగ్ వ్యవహారంతో గతంలో ప్రభుత్వాలు కూలిపోయినవి
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు




**కరీంనగర్, మే 27(నినాదం న్యూస్) :** గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ వ్యవహారానికి సంబంధించి మాజీ ఇంటెలిజెన్స్ ఐజి రాధాకిషన్ రావు ఇచ్చిన వాంగ్మూలంలో తన ఫోన్ ను టాపింగ్ చేయడం పట్ల స్పందిస్తూ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింగారావు మాట్లాడుతూఎన్నికల సమయంలో మేము మా పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన సమాచారాన్ని తెలుసుకొని ఎక్కడికక్కడ అడ్డంకులు సృష్టించి నారు.ఫోన్ టాపింగ్ వ్యవహారంలో రథాకిషన్ రావు ఇచ్చిన వాంగ్మూలంలో జువ్వాడి నరసింగా రావు పేరు రావడం జరిగింది.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో మచ్చ లేని నాయకుడిగా జువ్వాడి రత్నాకర్ రావు నాలుగు దశాబ్దాలు రాజకీయంలో ప్రజలకు సేవలు అందించినారు. నాడు కెసిఆర్ కుటుంబానికి కారులో డీజిల్ పోసుకునే పరిస్థితి లేదు.నేడు లక్షల కోట్ల రూపాయలకు ఎదిగినారు. వాస్తవాలు బయట పెడుతాననే కేసీఆర్ కుటుంబం నా ఫోన్ ను టాపింగ్ చేసినారు.20ఎకరాల ఫామ్ హౌస్ నేడు 100ఎకరాల ఫామ్ హౌస్ అయ్యింది. నాపై పోటీ చేసిన డా.సంజయ్ కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. అతను వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఎక్కడ భూములు దొరికితే అక్కడ దోచుకున్నారు.హరీష్ రావు కేటీఆర్ కేసీఆర్‌నా ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులు వారిపై రాష్ట్ర ప్రభుత్వానికి డి ఐజి కి ఫిర్యాదు చేస్తాం. ఎన్నికల సమయంలో విపరీతంగా డబ్బులు పంచి ఓటర్లను ప్రభావితం చేశారు.భూ దందాలో కోట్ల రూపాయలు తిన్నారు. కెసిఆర్ కుటుంబాని తెలంగాణ నుండి బహిష్కరించాలని కోరుతున్నాను.ఫోన్ టాపింగ్ వ్యవహారంతో గతంలో ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి.కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు బినామీల తమపై ఉన్న భూములను బదిలీ చేయకండి. మీమీద, మీ కుటుంబ సభ్యుల మీద నమ్మకం లేని విధంగా ఫోన్ ట్యాపింగ్ చేయడం సిగ్గు చేటు మీడియా ప్రతినిధుల యాజమాన్యం ఫోన్‌లను కూడా టాపింగ్ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేశారు. సీబీఐ విచారణ జరుగుతున్న భూములను సైతం కబ్జా చేసినారు, సినీ నటుల దంపతుల ఫోన్ లను ట్యాపింగ్ చేసి వారి కాపురాలు కూల్చివేశారు. నా ఓటమికి కారణం కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు, నా ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లనే నేను ఓడిపోయాను. ప్రజలు నన్ను ఆధారించినారు, నైతికంగా విజయం నాదే., ప్రజలు తిరగబడతారనే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో దాక్కున్నాడు. కల్వకుంట్ల కుటుంబం ఈ రాష్ట్రాన్ని కొంపముంచింది.ఈ వ్యవహారంపై ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తాం. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు బాణోతు శ్రావణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజీ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఫరెంట్‌గా పవన్ ఓజి చిత్రం

నినాదం సినిమా



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న సినిమాల్లో 'ఒ.జి' ఒకటి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డి.వి.వి.దానయ్య నిర్మాత. చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు దర్శకుడు సుజీత్. 'భజే వాయు వేగం' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆ చిత్ర కథానాయకుడు కార్తికేయ, దర్శకుడు సుజీత్ కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఒ.జి' సినిమా ప్రస్తావన రాగా, ఆ సంగతుల్ని పంచుకున్నారు సుజీత్. 'పవన్‌కల్యాణ్ సినిమాల్లో జపనీస్ సినిమాల ప్రభావం చాలా ఉంటుంది. పాటల్లోనూ, ఇతర సన్నివేశాల్లోనూ అది కనిపిస్తూ ఉంటుంది. అవకాశం వస్తే పవన్‌కల్యాణ్‌ని ఆ నేపథ్యంలో చూపించాలనుకున్నా. 'ఒ.జి'తో అది నెరవేరింది. ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే మాట నుంచే 'ఒ.జి' అనే పేరు పుట్టింది. అయితే సినిమాలో పవన్‌కల్యాణ్ పాత్ర పేరు ఓజాస్ గంభీర. గంభీర ఆయన పేరు, ఓజాస్ అనేది మాస్టర్ పేరు' అని చెప్పుకొచ్చారు సుజీత్. మొదట తనను రీమేక్ సినిమా కోసం పిలిచినట్టు చెప్పారు సుజీత్. 'పవన్‌కల్యాణ్‌తో ఒరిజినల్ కథ చేయడంలో ఉన్న అనుభూతి, కిక్ వేరు. అదృష్టవశాత్తూ ఒక రోజు 'కొత్త కథ ఏదైనా ఉందా?' అని అడిగారు పవన్‌కల్యాణ్. ఇన్ని రోజులు ఎదురు చూసినందుకు ప్రకృతి అలా సహకరించింది. ఒక్క లైన్ చెప్పగానే ఆయన చేయడానికి అంగీకారం తెలిపార'న్నారు సుజీత్. 'ఒ.జి'లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి కీలక పాత్ర పోషిస్తున్నారు.




# శరవేగంగా పుష్ప-2 చిత్రీకరణ

## ప్రత్యేక గీతం నటి కోసం అన్వేషణ

ఒకవైపు ప్రచార కార్యక్రమాలతోనూ... మరోవైపు చిత్రీకరణతోనూ బిజీ బిజీగా గడుపుతోంది 'పుష్ప2' బృందం. చిత్రీకరణ దాదాపుగా తుది దశకు చేరుకొంది. ప్రస్తుతం పతాక సన్నివేశాల్ని తెరకెక్కించడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఈ వారం నుంచి రెండు వారాలుపైగానే పతాక సన్నివేశాల్ని తెరకెక్కిస్తారని సమాచారం. పోరాట ఘట్టాలతోపాటు, కొన్ని టాకీ సన్నివేశాలు ఇందులో ఉంటాయని తెలుస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా... సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. రష్మిక మందన్న కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. పతాక సన్నివేశాల తర్వాత... ప్రత్యేక గీతం చిత్రీకరణపై దృష్టి పెట్టనుంది చిత్రబృందం. తొలి భాగంలోని 'ఊ అంటావా...' అంటూ సాగే ప్రత్యేకగీతం ఎంతో ఆదరణ పొందింది. అందుకు దీటుగా 'పుష్ప2'లో ప్రత్యేక గీతం ఉండేలా చిత్రబృందం జాగ్రత్తలు తీసుకొంటోంది. అందుకు సంబంధించిన పనులు కూడా మొదలైనట్టు తెలిసింది. అయితే ఇందులో ఆడిపాడే కథానాయిక ఎవరన్నదే ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ తారల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరి చిత్రబృందం ఎవరిని ఎంపిక చేస్తుందో, ఎవరికి ఆ అవకాశం దక్కుతుందో చూడాలి.

# ప్రేక్షకుల ముందుకు కల్కి స్పెషల్ బుజ్జి వెహికిల్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 ఏడీదర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో దీపికా కడుకొనే హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇండియన్ మైథలాజికల్ కాన్సెప్ట్ తో జానర్ లో వస్తున్న ఈ సినిమాలో ఇండియన్ దిగ్గజ నటులు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీ రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్. టీజర్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఇక ఇటీవల విడుదలైన బుజ్జి వీడియో అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. ఈ సినిమా కోసం బుజ్జి పేరుతో ఒక ఫ్యూచరిస్టిక్ కారు డిజైన్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ కారు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలా స్టైలిష్ గా ఉన్న ఈ కారు టాక్ అఫ్ ది ఇండియా గా మారింది. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఈ కారు గురించే చర్చ నడుస్తోంది. అందుకే ఈ కారును ఆడియన్స్ వద్దకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారట. జూన్ 27న కల్కి విడుదల కానున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్ లో భాగంగా బుజ్జి కారును వాడనున్నారట మేకర్స్. ఇందులో భాగంగా.. భారతదేశంలోని కొన్ని నగరాలకు బుజ్జి ను తీసుకురానున్నారట. అంతేకాదు.. ఆడియన్స్ బుజ్జితో సెల్ఫీలు తీసుకునే అవకాశాన్ని కల్పించనున్నారట. ఆ సమయంలో బుజ్జితో కల్కి టీమ్ కూడా ఉంటారని సమాచారం. దీంతో.. ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న విశ్వక్ సేన్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ దర్శించుకున్నారు. అతనితో పాటు గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్ కూడా స్వామివారిని దర్శించుకుంది. సోమవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చిత్రయూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాను మే 31 విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# పిన్ని మహేశ్వరితో కలసి తమిళనాట ఆలయాల సందర్శన

## తిరుమలతో అనుకోని అనుభూతి అంటున్న జాన్వీ



ప్రస్తుతం జాన్వీ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా జాన్వీ చెన్నైలోని ప్రముఖ ఆలయాన్ని సందర్శించింది. ముఖ్యమైన పనులు మొదలు పెట్టే ముందు జాన్వీ కపూర్ తన తల్లిని తల్చుకుంటూ శ్రీదేవికి ఇష్టమైన ప్రదేశాలకు వెళ్తుంటుందన్న విషయం తెలిసిందే. ఎక్కువగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటుంటుంది. అయితే, ఈ సారి చెన్నైలోని శ్రీదేవికి ఇష్టమైన ఆలయాన్ని సందర్శించింది. తన పిన్ని మహేశ్వరితో కలిసి జాన్వీ ముప్పాత్తనం ఆలయానికి వెళ్లింది. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. 'మొదటిసారి ముప్పాత్తనం ఆలయాన్ని సందర్శించాను. చెన్నైలో అమ్మకు ఎంతో ఇష్టమైన ప్రదేశం' అంటూ ఫొటోలకు క్యాప్షన్ జోడించింది. ఆలయ సందర్శన సందర్భంగా జాన్వీ సంప్రదాయ లంగాఓనీలో మెరిసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. : శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ (ఏజీనిరలతి ఐజూనీసీస) తరచు తిరుమల వెళుంటారు. తన సినిమా విడుదలకు ముందు, పుట్టినరోజునాడు, ప్రత్యేక తేదీల్లోనూ ఆమె తిరుమల స్వామి వారిని దర్శించుకుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ తరచూ అక్కడకు వెళ్లడానికి గల కారణాన్ని తెలిపారు. తన తల్లి మరణించిన తర్వాత చాలా అలవాట్లను మార్చుకున్నట్లు చెప్పారు. అమ్మ ఎప్పుడూ తిరుమల దేవుడి పేరును తలచుకుంటూ ఉండేది. షూటింగ్ గ్యాప్‌లో కూడా నారాయణ, నారాయణ అనుకుంటుండేది. ప్రతి ఏడాది పుట్టినరోజు స్వామి వారిని దర్శించుకునేది. ఆమె చనిపోయిన తర్వాత తన పుట్టినరోజుకి నేను ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నా. అమ్మ లేకుండా మొదటిసారి తిరుమల వెళ్లినప్పుడు ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. అక్కడికి వెళ్లిన ప్రతిసారి ఏదో మానసిక ప్రశాంతత లభిస్తుంది. అందుకే తరచు వెళ్తుంటాను' అని చెప్పారు. శ్రీదేవి తల్లి స్వస్థలం తిరుపతి కావడం గమనార్హం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741